వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 21, జూలై 2024 | 16 పేజీలు




# ఆపత్కాలంలో.... మేము సైతం



**వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకై సిద్ధంగా ఉన్నామన్న జిల్లా పోలీస్‌బాస్**

**ములుగు క్రైమ్, జులై 20, ప్రభాతవార్త:**

ములుగు జిల్లాలో రానున్న రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు, వంకల నుండి వచ్చే వరద నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే అవకాశం ఉన్నందున అందరు ఎత్తయిన సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఏమైనా సంఘటనలు జరిగితే డయల్ 100చేసి సమాచారం ఇచ్చినచో తక్షణమే సహాయక చర్యలు చేపడతామని ములుగు జిల్లా ఎస్పీశబరీష్ ఐపిఎస్ అన్నారు. జిల్లాలో భారీ

16 పేజీలో

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**కాటారం, ప్రభాతవార్త**

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గత మూడు రోజులుగా ఏడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మరియు మంథని నియోజకవర్గ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని

16 పేజీలో

# రైతు రుణమాఫీ అంతా.. అయోమయం



2లో..

**ఉమ్మడి వరంగల్లో 1.46 లక్షల మందికి మాఫీ చేస్తామని ప్రకటన**

**816.78 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని హంగామా**

**అనేకమంది పేర్లు జాబితాలో గల్లంతు**

**వ్యవసాయ పనులు వదిలి బ్యాంకుల చుట్టూ రైతుల చక్కర్లు**



**వరంగల్ బ్యూరో ప్రభాతవార్త :**

గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆనందంతో తబ్బిఉబ్బియ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నమాట నిలబెట్టుకుంటుందని ఆనందం వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన రైతుల సంఖ్యకు విడుదల చేసిన నిధులకు ఎలాంటి పొంతన లేకుండా పోయింది. లక్ష రూపాయల లోపు రుణమున్న రైతులకు సైతం రుణమాఫీ కకపోవడంతో అనేకమంది










# రైతు రుణమాఫీ అంతా అయోమయం

**- ఉమ్మడి వరంగల్లో 1.46 లక్షల మందికి మాఫీ చేస్తామని ప్రకటన**
**- 816.78 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని హంగామా.**
**- అనేకమంది పేర్లు జాబితాలో గల్లంతు**
**- వ్యవసాయ పనులు వదిలి బ్యాంకుల చుట్టూ రైతుల చక్కర్లు.**

*వరంగల్ బ్యూరో ప్రభాతవార్త :*

గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆనందంతో తబ్బిఉబ్బియ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నమాట నిలబెట్టుకుంటుందని ఆనందం వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన రైతుల సంఖ్యకు విడుదల చేసిన నిధులకు ఎలాంటి పొంతన లేకుండా పోయింది. లక్ష రూపాయల లోపు రుణమున్న రైతులకు సైతం రుణమాఫీ కకపోవడంతో అనేకమంది రైతులు వ్యవసాయ పనులు మానేసి బ్యాంకుల చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు. వారికి సమాధనం చెప్పలేక బ్యాంక్ అధికారులు సైతం తలలు పట్టుకున్నారు. ఇప్పటివరకు అధికారికంగా ప్రభుత్వం ఎంత మందికి రుణమాఫీ చేశారో జాబితా ప్రకటించకపోవడంతో అనేక మంది రైతులు అయోమయంలో పడ్డారు.

**ఉమ్మడి వరంగల్లో 1.46 లక్షల మందికి 816.78 కోట్లు విడుదల చేస్తాని ప్రకటన.**

జిల్లా అధికారులు అనే కసరత్తులు చేసి ఉమ్మడి వరంగల్ ఇజల్లా వ్యాప్తంగా ఒక లక్ష రుణమాఫీకి సంబంధించిన రైతులు 1 లక్ష 46 వేల 119 మంది రైతులు ఉన్నట్లు లెక్కలు తేల్చారు. వీరికి 816.78 కోట్ల నిధులు కేటాయి స్తున్నట్లు కూడా ప్రభుత్వం ప్రకటించింది. వీరికి గువారం సాయంత్రం నాలుగు గంటలకు రైతుల వ్యక్తిగత ఖాతాల్లో నిధులు వేస్తామని చెప్పడంతో అనేక మంది రైతులు సెల్‌ఫోన్లని పట్టు కుని చూస్తూ గడుపు



తున్నారు. కానీ గత రెండు రోజులుగా ఎంత మందికి రుణమాఫీ నిధులు పడ్డాయో అర్హులు ఎవరు అనర్హులు ఎవరు ఎన్ని నిధులు మంజూరు చేశారో ప్రభుత్వంకానీ వ్యవసాయ బ్యాంకు అధికారులు కానీ చెప్పడం లేదు. వ్యవసాయ పనులు మరియు బ్యాంకుల చుట్టూ రైతులు ప్రస్తుతం వానాకాలం సీజన్ రైతులు వరి నాట్లు వేయడం కోసం తమన పనుల్లో బిజీగా ఉంటారు. అయితే గత రెండు రోజులుగా రైతు రుణమాఫీ కాని రైతులు అనేకమంది తమ తమప్రాంతాల్లో ఉన్న బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బ్యాంకు అధికారులను మాకెందుకు రుణమాఫీ రాలేదని అడు తున్నారు. వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక బ్యాంకు అధి కారులు సైతం తలలు పట్టుకుంటున్నారు.పలువురు ప్రభుత్వ అధికారులు, బ్యాంకు ఉద్యోగులు తెలిపిన అనధికారిక సమాచారం ప్రకారం ఒక రేషన్ కార్డు యూనిట్‌గా ఒకరి కంటే ఎక్కువ మంది రుణం తీసుకుంటే ప్రస్తుతం రుణమాఫీ జరగడం లేదని అలాగే ఆధార్ కార్డు ప్రకారం బ్యాంక్ అకౌంట్లోపేరు లేకున్నా అటాగే లక్ష రూపాయలకన్నా ఎక్కువ రుణం ఉన్న మొదటి విడతలో రుణమాఫి జరగడం లదని చెప్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారికంగా జిల్లాల వారీగా రుణమాఫీ అర్హుల జాబితా ప్రక టించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*బచ్చన్నపేట, జూలై 20 ప్రభాతవార్త :*



మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మొదటి విడత రుణమాఫీ అయిన రైతులు అందరు కలిసి గ్రామ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పరిదే శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌చైర్మన్ రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఉపచారి, పాక్స్ డైరెక్టర్ రాములు, శ్రీకాంత్, మురళి, నరసింహులు, సత్తయ్య, నర్సయ్య, పర్శరాములు, బాలయ్య, శ్రీను, సిద్దులు, యూత్‌నాయకులు కరుణాకర్, కరుణాకర్‌రెడ్డి, చంద్రమౌళి, ప్రవీణ్, నవీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లుతున్న అగ్రీకల్చర్ ఫీల్డ్‌ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డికి సత్కారం

*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కులోగల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ కె.శ్రీకాంత్‌రెడ్డి గత మూడుసంవత్సరాలుగా రైతులకు, మహిళా సంఘాలకు అపారమైన బ్యాంకు సేవలను అందించడపట్ల ఘనంగా సత్కరించారు. శనివారం జనగామ బ్రాంచ్ నుంచి హుకల్ హవేలి బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లుతున్న ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి కి నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఓబుల్‌కేశ్వాపూర్, సిద్దెంకి, ఎల్లంల, పెద్దరాంచర్ల, పెంబర్తి రైతులతోపాటు రైస్‌మిల్ యాజమాన్యం మాదారపు రాజు తదితరులు పాల్గొని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె.ఉత్తమ్, క్రెడిట్ ఆఫీసర్ విక్రమ్ జయప్రకాష్, నూతన అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ శిల్పతోపాటు బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో పద్మవ్యూహం

**-పెరుగుతున్న ట్రాఫిక్‌వెతలు**
**-ట్రాఫిక్‌తో వాహనదారుల బేజారు**
**-ప్రధాన చౌరస్తాలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి**
**-సమస్యలపై దృష్టి సారించాలని కోరుతున్న వాహనదారులు**

*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల పట్టణంలో వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరగడంతో ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడం లేదు. ఎక్కడ పడితే అక్కడ యూటర్న్‌ల దగ్గర వాహనాలు ఇష్టారాజ్యంగా నిలపడం, రాంగ్ రూట్(వ్యతిరేక దిశలో) వాహనాలు నడపటం నిబంధనలు పాటించకపోవడంతో ట్రాఫిక్ కష్టాలు తీవ్రమవుతున్నాయి. పరకాల పట్టణం అన్ని రంగాల్లో విస్తరించడంతో పాటు ప్రతి రోజు ప్రజల రాకపోకలు కూడా విప రీతంగా పెరిగిపోయాయి. వాహనాలు కూడా పెద్ద సంఖ్యలో తిరుగు తుంటాయి. అయితే పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో బస్టాండ్ చౌరస్తాల దగ్గర పాత ఏటీఎం సెంటర్, అంబేద్కర్ విగ్రహం వద్ద నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉదయం ఉద్యోగాలకు వెళ్లే వేళ, పాఠశాలల సమయం, సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే వేళ పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయాల్లో వాహనాలు కిక్కిరిసి పోతాయి. రద్దీ అధికంగా మారడంతో నిత్యం రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిపై ఫుట్ పాత్‌లు అక్రమణకు గురవు తున్నాయి. కీనం వాహనాల నిలువుదలకు కూడా స్థలం లేదు.



స్థానికులతో పాటు వివిధ అవసరాల నిమిత్తం సమీప గ్రామాల ప్రజలు పట్టణానికి వస్తుంటారు.దీంతో రహదారులు కిక్కిరిసిపోతున్నాయి. వాహనదారులు, పాదాచారులను తప్పించే సమయంలో ఒక్కోసారి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ప్రాన కూడలి వద్ద వాహనాలతో నిండి రాకపోకలు ఆలస్యమవుతుందని ట్రాఫిక్ నియంత్రించేందుకు సిగ్నల్స్ లేవని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు అక్కడక్కడ వాహనాలను నియంత్రిస్తున్న ఆ చర్యలు ఏ మాత్రం చాలడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ట్రాఫిక్ వల్ల చాలా ఇబ్బందులు పడుతు న్నామని పిల్లలను స్కూల్స్‌కు తీసుకెళ్లేటప్పుడు ఇబ్బందులకు గువుతున్నామని పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్‌ను ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడంపై అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**-ఎన్ఎస్‌యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్‌గౌడ్**

*పరకాల, జూలై 20, ప్రభాతవార్త*




అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని ఎన్ఎస్‌యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాటమయ్య రక్షకవచం పథకం ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గీతా కార్మికులు చెట్టుపై నుండి కింద పడి ప్రాణాలు కోల్పోకుండా ఉండడానికి రక్షణ కవచంగా ఉండే కాటమయ్య రక్ష కవచం పథకం ద్వారా గీత కార్మికులకు ప్రత్యేక కిట్లను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినయ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. చెట్టుపై నుండి పడి మరణాలు సంభవించకుండా మంచి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వాలు గౌడ కులస్తుల మరణాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మొరపెట్టుకున్న నామమాత్రంగా స్పందించారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ, మండల కేంద్రాలలో నీరా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, గతంలో చెట్టుపై నుండి పడి చనిపోయిన గౌడ సోదరులకు ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సమయంలో లైసెన్స్‌లు లేని గీతా కార్మికులు చెట్టుపై నుంచి కింద పడి ప్రాణాలు పోగొట్టుకున్న కార్మికులు శాశ్వతంగా వైకల్యంతో బాధపడుతున్న గీతా కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న గౌడ కుటుంబాల పిల్లల చదువులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందజేయాలని, గౌడ కులస్తులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అభినయ్‌గౌడ్ ముఖ్యమంత్రిని కోరారు.

## నిలిచిపోయిన ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేయాలి

**-ఎన్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్**

*పరకాల, జూలై 20, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 100 పడకల ఆసుపత్రి పనులను వెంటనే పర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 38 కోట్ల నిధులతో ఆసుపత్రి అభివృద్ధి పనులు ప్రారంభించిన, కాంట్రాక్టర్లకు ప్రభుత్వ బిల్లులు చెల్లించకపోవడంతో అర్ధంతరంగా పనులు నిలుపుదల చేసారని తెలిపారు. పనులు ప్రారంభించి రెండేళ్ల గుడస్తున్న వంద పడకల హాస్పిటల్ నిర్మాణం ఇప్పటివరకు పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో వంద పడకల నిర్మాణం చేపడితే, ఇప్పటి వరకు పనులు పూర్తికాక పోవడంతో అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని, నిర్మాణ పనులు నత్తనడకన నడవడం వల్లే సరైన సమయానికి పూర్తి కాలేదన్నారు. ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొనస్తామని ప్రారంభించే ముందు చెప్పి ప్రజాప్రతినిధులు, ఇచ్చిన మాటను నిలుపుకోలేకపోయారని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక చాలా మంది ప్రైవేటు హాస్పిటల్ సంప్రదిస్తున్నారని, ప్రైవేటు హాస్పిటల్ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు సరిపడ సౌకర్యాలు ఉంటే ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండక పోయేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పట్ల దృష్టి సారించి వెంటనే పనులు పూర్తి చేసి వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని మడికొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు.

## బిజెపి మండల సమావేశాన్ని విజయవంతం చేయండి

..శివర్ల రమేష్

**చింతపల్లి ,20జులై,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం గత ఎన్నికలను ఉద్దేశించి మండల సమా వేశం ఏర్పాటు చేయడం జరుగు తుందని మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూటుపల్లి రవికుమార్ హాజరై ప్రసంగి స్తారని తెలిపారు. మండలంలోని బిజెపి నాయకులు,ప్రజా ప్రతి నిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# వెళ్లిన వారికి వీడ్కోళ్లు వచ్చిన వారికి స్వాగతాలు

*గూడూరు, జూలై 20, ప్రభాతవార్త*

సాధారణ బదిలీల్లో భాగంగా తమ ప్రాంతానికి వచ్చిన ఉపాధ్యాయులను స్వాగతించడంతో పాటు తమ వద్ద నుండి వేరే పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని అయోధ్యాపురం పాఠశాలలో శనివారం సందడి నెలకొంది. అయోధ్యాపురం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని అయోధ్యాపురం హైస్కూల్‌తో పాటు పలు పాఠశాలలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు ఇటీవల చేపట్టిన బదిలీల ప్రక్రియలో వేరే పాఠశాలలకు బదిలీ అయ్యారు. అదే సమయంలో వేరే పాఠశాలల నుండి అయోధ్యాపురం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు కూడా పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. కాగా శనివారం స్కూల్ కాంప్లెక్స్ సెంటర్‌లో కాంప్లెక్స్ హెచ్‌ఎం రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించగా



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను కూడా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వై వెంకటయ్య, సాహిద్‌అలీ, చంద్రమౌళి, వేణు, గోపినాథ్, జగదీష్, రాజు, రమేష్, కోటి పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్‌కు ఘనసన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 20 ప్రభాతవార్త :*

సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో శనివారం ఉదయం నాన్‌టీచింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నియమితులైన పాలకమండలి సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బి.రాజునాయక్ అధ్యక్షత వహించిన సన్మాన సభలో ప్రొ.బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్న ప్రమోషన్స్, సుబేదారిలోని నాలుగు కాలేజీలకు సంబంధించిన వారి సమస్యల గురించి మాట్లాడారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ సమస్యలు ఏమైనా మా దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు రాజునాయక్ మాట్లాడుతూ పాలకమండలి సభ్యులు నాలుగు కాలేజీ ఉద్యోగుల సమసనయలపై ప్రత్యేక దృష్టిసారిస్తారని అలాగే మాకు సహకరించాలని కోరారు. అనంతరం నూతనంగా నియమితులైన ప్రొ.బి.సురేష్‌లాల్, డాక్టర్ బి.రాంరెడ్డి, డా.చిర్ర



రాజులను సన్మానించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఎఆర్.అశోక్‌బాబు, కె.నర్సయ్య, యూనియన్ సభ్యులు సెక్రటరీ పుల్ల సుశీల్, ఇమ్మడి రవీందర్, కార్తిక్, ఎస్.పద్మావతి, ఎండి.నిజాముద్దీన్, మహర్షి, నర్మెట ఐలయ్య, అశోక్, కేశవ్, అనురాధ, విజయ, పవన్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 20 ప్రభాతవార్త :*




హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా రసాయనశాస్త్ర విభాగంలోని ల్యాబ్‌లో చెత్తాచెదారం తొలగించి పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అధికారుల సూచనల మేరకు ప్రతీ శనివారం కళాశాలలో విభాగాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చేపడుతున్నట్లు తెలిపారు. కళాశాలలో మూడు ఎన్‌ఎస్‌ఎస్ విభాగం యూనిట్లు ఆధ్వర్యంలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఇందులో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డా.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతురుణమాఫి జరగలేదని ఒక రైతు ఆందోళన

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 20, ప్రభాతవార్త :*

నేను 40 వేలు తీసుకున్నాను రుణమాఫీ కాలేదు. నేను పేద రైతును నేను ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 వేలు మాత్రమే అంత రుణం తీసుకున్నాను. కానీ నాకు రుణమాఫీ కాలేదు. ఎందుకు కాలేదని అడిగితే అటు వ్యవసాయ అధికారులు కానీ ఇటు బ్యాంకు ఉద్యోగులు కానీ సరైన కారణం చెప్పడం లేదు.



# ఆటో డ్రైవర్లుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

**ప్రతి ఏటా రై. 25000లను ఆర్థిక భృతిని అందించాలి**

**తాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుడిమళ్ల రవికుమార్**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 20, ప్రభాతవార్త :*




ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుడిమళ్లరవి కుమార్ ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. శనివారం బాలసముద్రం ఏకశిలా పార్కు దగ్గర ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఆటోడ్రైవర్ల దీక్షలో ముఖ్య అతిథిగా హాజరై దీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పొందుపరచిన ఆటో డ్రైవర్లకు రూ. 12 వేల రూపాయలను ఇస్తామని హామీని తక్షణమే ప్రటించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 6 లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఆశ చూపించిన ప్రభుత్వం గడిచిన 7 నెలల్లో నేటికి కార్యరూపం దాల్చలేదని ఆయన ఆవేదన వ్యక్త చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఆటోడ్రైవర్లు అప్పుల పాలవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది మంది ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవడానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఆటో డ్రైవర్లకు ఏటా రూ. 25,000 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు రూ. 1000 కోట్లతో కార్పొరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్ భీమా పథకం అమలు చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడు నాయకులు ఇమ్మడిశెట్టి రాజు, గౌని రాజు, ఆవుల నవీన్ కుమార్, అక్కినపల్లి అంజన్న, గోపబోయిన రాజు, అమంచ ప్రశాంత్, బండారి శ్రీకాంత్, దామెర సాగర్, తాళ్ళ అంజి, ఆకుల వెంకటేష్, పెసరు శివ, కొట్టే జోసఫ్, గాదేపాక కిరణ్, తప్పెట పరశురాములు, కోయ్యడ శివ, వస్కుల రాజ్ కుమార్, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# గూడూరు ఎస్ఐ బదిలీ

*గూడూరు, జూలై 20, ప్రభాతవార్త*

గూడూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ నగేష్ బదిలీ అయ్యారు. జిల్లాలో పని చేస్తున్న పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ రాంనాథ్‌కేకన్ శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. బదిలీల్లో భాగంగా గూడూరు ఎస్ఐ నగేష్ మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసారు. కాగా ఆయన స్థానంలో ప్రస్తుతం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బి గిరిధర్‌రెడ్డికి పోస్టింగ్ ఇచ్చారు. జిల్లాలో మొత్తం 13 మంది ఎస్ఐకి స్థాన చలనం కలిగిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేసారు.

# వర్షానికి కూలిన మట్టిగోడ

*గూడూరు, జూలై 20, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ గ్రామంలో సోలం లక్ష్మికి చెందిన ఇంటి మట్టిగోడ వర్షానికి కూలిపోయింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిచి నానిపోయిన మట్టిగోడ శనివారం కూలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు.

# రెండు గ్రామాల్లో వైద్య శిబిరాలు

*గూడూరు, జూలై 20, ప్రభాతవార్త*

మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న హనుమాన్‌తండాలో, భూపతిపేట శివారు కారంపొడితండాలో శనివారం వైద్యశిబిరాలు నిర్వహించినట్లు అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున తెలిపారు. ఈ వైద్యశిబిరాల్లో 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరంతో భాధపడుతున్న వారి నుండి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణ, దోమల నివారణపై ప్రజలకు అవగాహన కలిగించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ శిబిరాల్లో పలువురు వైద్యులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

*రాయపర్తి, జూలై 20 ప్రభాతవార్త :*



నిరుపేదల పాలిటీ పెన్నిధిగా, బడుగు బలహీనవర్గాలకు ఆశాజ్యోతిగా వారివెంట నేనున్నాను అంటూ నిరుపేదలకు అండగా ఉంటున్నారు ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి. మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓరుగంటి సారయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి శనివారం నిత్యావసర వస్తువులు, ఒక క్వింటా బియ్యంను అందచేశారు. నిరుపేద కుటుంబాలకు తన ఫౌండేషనన ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలే ప్రాణం అంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటు అనేక పేదల కుటుంబాల జీవితాలలో వెలుగులు నింపుతున్న ఎస్‌ఆర్‌ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డిపట్ల పలువురు అభినందనలు తెలియచేస్తున్నారు. కార్యక్రమంలో బిల్లా వెంకట్‌రెడ్డి, ఎస్సీసెల్ ఉపాద్యక్షుడు గబ్బెట బాబు, చిర్ర దర్గయ్య, లింగాల శ్రీనివాస్‌రెడ్డి, గాడిపెల్లి వెంకటయ్య, ఎన్‌ఎస్‌యుపీఎస్‌సీ లీడర్ సుధాకర్, ఎస్టీసెల్ అధ్యక్షులు సురేంద్ర రాథోడ్‌నాయక్, యాకయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గోదావరి తీర ప్రాంతంలో విస్తారంగా వర్షాలు పడుతున్నందున, అన్ని ప్రాజెక్టుల నుండి నీటి విడుదల జరుగుతున్నదని, గోదావరి నది ప్రవాహం పెరుగుతున్నందున కాళేశ్వరం మరియు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు పొలం పనులకు వెళ్ళరాదని, అదేవిధంగా ప్రజలు గోదావరి తీర ప్రాంతంలోకి స్నానాలకు గాని ఇతర పనులకు గాని వెళ్లరాదని, పశువులను



ఆరుబయట మేతకు వదలొద్దని, జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని ఆయన పేర్కొన్నారు. అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9030632608 కంట్రోల్ రూము 18004251123 నంబర్లుకు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

# రెండో ఏఎన్ఎం ముత్తక్క కటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**

కాటారం, జూలై 20, ప్రభాతవార్త

జయశంకర్ భపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం 2వ ఏఎన్ఎంగా పనిచేస్తున్న చీడం ముత్తక్క కుటుంబంను ప్రభుత్వం వెంటనే ఆదుకొని రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద 2వ ఏఎన్ఎంలు అందరూ కలిసి వర్షంలో తడుస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీస్ మాట్లడుతూ...గత 17 సంవత్సరాలుగా రెండవ ఏఎన్ఎంలుగా విధులు నిర్వర్తిస్తున్న వీరిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకుండా చోద్యం చూస్తుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఏఎన్ఎంల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. వైద్య శాఖలో పని చేస్తూ అందరికి వైద్య పరంగా సేవ చేస్తూ వారి ఆరోగాన్యలను నాశనం చేసుకుంటున్నా కూడా ప్రభుత్వానికి వారి మీద కనికరం లేదన్నారు.



గత ప్రభుత్వంలో రెండవ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలని సమ్మె చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ నాయకులు సంఘీభావంగా వచ్చి మా ప్రభుత్వం వస్తే మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తామని, మీకు హెల్త్ కార్డులు ఇస్తామని, ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా రెగ్యులరైజ్ చేస్తామని హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలు ఇప్పటికైనా నిలబెట్టుకోవాలని అన్నారు. అదేవిధంగా ఇక్కడున్న జిల్లా యంత్రాంగం కూడా ముత్తక్క మృతి పట్ల సానుభూతి ప్రకటించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ముత్తక్క కుటుంబానికి వెంటనే ప్రభుత్వం రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు..సరళ, శ్యామలత, పార్వతి, విజయ, సునీత, సుజాత, భారతి, సంధ్య, వెంకటమ్మ, స్వప్న, రజిత, అనసూయ, శ్రీలత, యాదలక్ష్మి, దీన, భాగ్యలక్ష్మితో పాటు అన్ని పీహెచ్‌సీలలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# వర్షాల వేళ వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

**-మహాముత్తారం ఎస్సై**

**మహేందర్ కుమార్**

మహాముత్తారం, జూలై 20, ప్రభాతవార్త

వర్షాల వేళ వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...అధిక వేగంతో వెళ్లవద్దని, స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని సూచించారు. పరిమిత వేగంతో వాహనం నడపాలని అన్నారు. విధిగా హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. వాహనం సరైన కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలన్నారు. అధిక వర్షం కురిసేటప్పుడు లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లరాదని అన్నారు. చెట్ల కింద నిల్చోకూడదని, వర్షాలకు చెట్లు



కూలే ప్రమాదం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. అందుబాటులో నిరంతరం పోలీసులు, మున్సిపల్/గ్రామ పంచాయతీ సిబ్బంది ఉంటారని కావున వారి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.

# రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ**

**ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్**

మహాదేవపూర్(కాటారం), జూలై 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా 2022 మే 6న వరంగల్ బహిరంగ సభలో కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్‌లో, 2023 సెప్టెంబర్ 17న కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి విడతలో లక్షలోపు రుణమాఫీకి 11,50,193 మంది రైతుల ఖాతాలకు 6,098,93 కోట్ల రూపాయలు విడుదల చేయడం శుభపరిణామం అని అన్నారు. ఈ రుణమాఫీ ద్వారా 10,84,050 లక్షల కుటుంబాలు లబ్ది చేకూరిందని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సంకెళ్లను వేసి కేసులు నమోదు చేసి రాష్ట్ర రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీలో భాగంగానే మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరికి ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేసిందని, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకాన్ని అమలుపరుస్తుందని తెలిపారు. అలాగే 500 రూపాయలకు వంట గ్యాస్‌ను కూడా అందిస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం పథకానికి ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. పించన్లను పెంచడం కాకుండా రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమాను 10 లక్షల వరకు పెంచిందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడు నెలల కాలంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు కూడా నిర్వహిస్తుందన్నారు. అలాగే ఎన్నికల హామీలో భాగంగా హామీ భాగంగా హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి చేసి కాంగ్రెస్ మాటే శిలా శాసనం అని నిరూపించిందన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## కాజ్‌వేల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**-కేశవపూర్ పెద్దవాగును పరిశీలించిన అధికారులు**

మహాముత్తారం, జూలై 20, ప్రభాతవార్త



కాజ్‌వేల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శనివారం మహాముత్తారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవోతో పాటు ఇతర అధికారులు మండలంలోని వివిధ గ్రామాల్లో వరద ప్రభావాన్ని అంచనా వెయడం గురించి సందర్శించినట్లు తెలిపారు. కాజ్ వేల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలను తీసుకోవడం జరిగిందని మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేంద్ర కుమార్ తెలిపారు.

## లోలెవల్ కాజ్ వేల పరిశీలన

కాటారం, జూలై 20, ప్రభాతవార్త



కాటారం మండలంలోని అలుగువాగుతో పాటు తదితర లోలెవల్ కాజ్ వేలను కాటారం సీఐ ఈ. నాగార్జునా రావు కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనదారులు వాహనాలను కాజ్ వేలపై దాటించే ప్రయత్నం చేయకూడదని సూచించారు. ప్రజలు ప్పటికప్పుడు అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. వారివెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రెడ్డిగాండ్ల సంఘం అధ్యక్షుడిగా అయిత సంపత్ రెడ్డి

**-ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక**

మల్హర్‌రావు, జూలై 20, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాలలోని రెడ్డిగాండ్ల సామాజిక వర్గానికి శనివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షుడిగా అయిత సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తోటపల్లి మహేందర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శిగా కుంభం బాపురెడ్డి, కోశాధికారిగా అయిత స్వామి, ఆర్గనైజింగ్ అయిత చందులను సామాజిక వర్గ పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షుడు అయిత సంపత్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి గాండ్ల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# కందుల బండ గుడిసె వాసులకు పక్కా గృహాలు నిర్మించేందుకు కృషి చేస్తా

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 20, ప్రభాతవార్త :*

హనుమకొండ న్యూ శాయంపేట ప్రాంతంలోని కందుల బండ ప్రాంతంలో గుడిసెలు వేసుకున్న వారందరికీ ప్రభుత్వ పట్టాలెప్పించి పక్కాగృహాలు నిర్మించేందుకు తన వంతు కృషి చెస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 579 గల 7 ఎకరాల 18 గుంటల భూమిలో ఇల్లు లేని నిరుపేదలు 250 మంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. ఆ గుడిసెలను. గత వారం క్రితం న్యూ శాంపేటకు చెందిన ఎమ్మార్పిఎస్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఆభూమి తమకే చెందుతుందని దౌర్జన్యంగా గుడిసెలను తొలగించి నానా బూతులు తిడుతూ సిపిఎం జెండా గద్దెను కూల్చివేశారు. ఆగుడిసె వాసులను



పరామర్శించడానికి శనివారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధిత గుడిసె వాలసులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. సిపిఎం పార్టీఆధ్వర్యంలో అనేక పోరాటాల ద్వారా వేలాదిమందికి ఇండ్లు కల్పించారు. ఆత్మస్థైర్యంతోఎ సిపిఎం పార్టీ అండతో ఆ భూమి దక్కేంతవరకు పోరాటం కొనసాగించాలని, ఇలాంటి అవకతవకలు అనేకసార్లు ఏదుర్కొన్న చివరకు పార్టీ ప్రజలు విజయం సాధిస్తారని సిపిఎం పార్టీ జిల్లా కమిటి, మండల కమిటి నాయకత్వంలో సమరశీల పోరాటాల ద్వారా భూమిని సాదించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇండ్లు లేనటువంటి పేద ప్రజలకు ఆ భూమిని పట్టాలిచ్చి పక్కా ఇల్లు నిర్మించే విధంగా తాను కృషి చేస్తానని మీరు పార్టీ అండతో భూమి కోసం రాజీలేని పోరాటాలు చేయాలని వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. సిపిఎం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో గుడిసె వాసులతో కలసి ఎమ్మెల్సీకి వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి, జి.ప్రభాకర్ రెడ్డి, ఎం.చుక్కయ్య, భాను నాయక్, పార్టీ మండల నాయకులు ఓరుగంటి సాంగయ్య, జంపాల రమేష్ తొట్టె మల్లేశం, కారు ఉపేందర్, బొట్ల కుమార్, మదన్, మురళి, విమల, ఉమా, సరూప, లక్ష్మీ, భారతి, రాజు, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పక్కనపెట్టిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదు

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే**

**నాయిని రాజేందర్‌రెడ్డి**

*హన్మకొండజిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*

పారదర్శకమైన పాలన అందించే దిశగా అడుగులు వేసుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెళ్తుంటే తమ స్వార్థ రాజకీయ మనుగడ కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరుపై హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ 7, 8 ఏళ్ల క్రితం నిర్మించిన రెండు పడకల ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇన్ని రోజులుగా ఇవ్వని మీరు ఈ రోజు ఎమ్మెల్యే ఆపుతున్నారని విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. ఏజెంట్లను పెట్టుకొని వసూలు చేసి చాలా మంది నిరుపేద కుటుంబాలకు అన్యాయం చేశారు. ఈ రోజు మీ బండారం బయటకు వస్తుందనే నెపంతో ఈ రోజు నేను కారణం అంటున్నారు. ఎమ్మెల్యే అయినా దగ్గర ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేదు అంటున్నావ్ ఆధారాలతో చూపిస్తున్న, మాడ విధులకు 30




కోట్ల నిధులు టెండర్లు జరిగాయి. ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు కేటాయించారు. ఇందులో 7 కోట్లకు ప్రొసీడింగ్‌లు కూడా తీసుకొని వచ్చి పనులు జరుగుతున్నాయన్నారు. పాండురంగడు అనే వ్యక్తి గత పాలనలో కేసిఆర్, కేటీఆర్‌తో తిరిగిన అతను వారి హయాంలో కోర్టును ఆశ్రయించి ఆర్ట్స్ కాలేజ్ వెనుకాల, భద్రకాళిబండ్ దగ్గర నిర్మాణంలో ఉన్న ఇళ్లను కూల్చివేయాలని కేసు వేసింది వీళ్లే. ప్రస్తుతం జడ్జిమెంట్ వచ్చిన క్రమంలో నేను చేయించాను అని ప్రజల్లో ఒక విష ప్రచారం చేస్తున్న తీరు చాలా సిగ్గచేటన్నారు. రాజేందర్‌రెడ్డి ఓట్లు దున్నుకున్నాడు మీ ఇల్లు కూల గొడుతున్నారు. అంటున్నారు. ప్రజలకు తెలియజేస్తున్నా.. ఎవరి హయాంలో కోర్టుకు వెళ్లారు ఎవరి కనుసన్నాల్లో ఈ విద్వాంసానికి తెరలేపారు ప్రజలు ఆలోచించండి. ఈ రోజు దొంగే దొంట అంటున్నారు. సుమారుగా 100 ఇళ్ల నిర్మాణాలు చేసి పంపిణి ఎందుకు చేయలేదు. ఈ ఏజెంటులు డబ్బులు తీసుకున్నారు కాబట్టి వాటి వెనక నీ హస్తం ఉంది. కాబట్టి పంపిణి చేయకుండా ఉంది. వాస్తవం కాదా..? కలెక్టర్ ఆధ్వర్యంలో ఇళ్ల పంపిణి కోసం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఈ రోజు నేరు రానున్న రోజుల్లో పారదర్శకముగా నిఖార్సైన అర్హులకు అందరి సమక్షంలో పంపిణి చేస్తానన్నారు. రైతు రుణమాఫీలో అన్ని అవకతవకలు అంటున్న నీకు అసలు వ్యవసాయం గురించి తెలుసా అన్నారు. ముందు మీ హరీష్‌రావుని రాజీనామా చేయమని చెప్పన్నారు నీ హయాంలో ప్రపోసల్ పెట్టిన నయింనగర్ బ్రిడ్జి నిర్మాణం ఎందుకు చేపట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, రామ్‌ప్రసాద్, పోతుల శ్రీమాన్, విజయశ్రీరజాలి, ఎంపీ ఆనంద్, మాజీ కార్పొరేటర్ అబూబాకర్, బక్కర్, మైనార్టీ సెల్ అద్యక్షులు మీర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ రామకృష్ణ బంక సంపత్‌యాదవ్, పాల్గొన్నారు.

## సుస్మిత డెంటల్ హాస్పిటల్-2వ బ్రాంచిన ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



హనుమకొండ విజయటాకీస్ రోడ్డు కాకజీ కాలనీలో శనివారం సుస్మిత డెంటల్ హాస్పిటల్-2వ బ్రాంచిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్లు మాడిశెట్టి సుస్మిత, తోట నాగార్జునలు ఆధినిక పరికరాలు, ఉపకరణాలతో ఏర్పాటు చేసిన ఈ క్లినిక్ ప్రజల నోటి ఆరోగ్య వసరాలను తీర్చగలదని అన్నారు. ఈ రోజుల్లో చాలా మంది సాధరణ దంత సమస్యలతో బాధపడుతున్నారని, రోగులకు దంత సంరక్షణ సేవలను అందించడంలో ఈ క్లినిక్ ఎంతగానో దోహదపడ్డారని, వ్యాపార దృక్పథంతో ఆలోచించకుండా సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తే మంచి పేరు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

## రైతులు ప్రభుత్వానికి సహకరించాలి

*పర్వతగిరి, జులై 20, ప్రభాతవార్త*



పర్వతగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఏనుగల్లు, చింత నెక్కొండ, గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులతో అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిడివో శంకర్, ఎంపివో శ్రీనివాస్‌లు శనివారం సమావేశమై మాట్లాడారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని, మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం అందించేలా చూస్తానని, రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆమె చెప్పారు. కాగా ఎకరానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించేలా చూడాలని రైతులు ఆమెను కోరారు.




## నేడు ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవాలు

**-శ్రీశిర్డి సాయి సంస్థాన్ వ్యవస్థాపకులు డాక్టర్ విజయపాల్‌రెడ్డి**

*పరకాల, జులై 20, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని శ్రీషిర్డి సాయి బాబా మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ పింగిలి విజయంపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ శుక్ల పౌర్ణమి రోజు కలియుగ ఆరాధ్య దైవ్యం అనంతకోటి బ్రహ్మాండ నాయకుడు జగత్గురుజగత్ రక్షకుడు సమర్ధ సద్గురు సాయినాథుని సన్నిధిలో గురు పౌర్ణమి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీరామాభిషేకం, పుష్పాభిషేకం, అర్చన పూజ కార్యక్రమాలునిర్వహిస్తారని ఆయన అన్నారు. ఆదివారం ఉదయం 4గంటలకు గణపతి హోమం, ఉదయం నాలుగున్నర గంటలకు కాగడ హారతి, ఉదయం ఐదున్నర గంటలకు క్షీరాభిషేకం, అభిషేకం తదుపరి అలంకరణ, ఉదయం 8.30 గంటలకు శ్రీ సత్యనారాయణస్వామి, సామూహిక వ్రతములు, ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సామూహిక అర్చనలు ఉదయం 11 గంటలకు శ్రీసాయిబాబా భజన మదలి జరుగుతాయని ఆయన అన్నారు. ఆదివారం జరిగే గురుపౌర్ణమి ఉత్సవాలకు భక్తులు, పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా కృపాటాక్షములు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజయపాల్‌రెడ్డి కోరారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

*పర్వతగిరి, జులై 20, ప్రభాతవార్త*

భారీ వర్షాల దృష్ట్యా పర్వతగిరి సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు డీపీవో, సీఈవో ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో చేయవలసిన ముఖ్యమైన పనులపై పూర్తి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలన్నారు. నీటి గుంతలను గురించి వాటిని పూడ్చే విధముగా ఫోన్ చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న పైపు లైన్ లీకేజీలకు గుర్తించాలన్నారు. పారిశుద్ధ్య పనులు ఎక్కడ కూడి మురికి కాల్వలు లేకుండా చూడాలన్నారు. మురికి కాలవల వెంబడి పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ కవర్లు, లేకుండా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎంపీడబ్ల్యూ సిబ్బందిని ఎప్పటికప్పుడు పనులు చేయాలన్నారు. వాటర్ ట్యాంక్‌లను పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. మీ గ్రామంలో ఉన్న ఆశలను పిలిపించి గ్రామములో ఉన్న జ్వర పీడిత భారిన పడిన వారి యొక్క పేర్లు తీసుకొని ఆ ఏరియా సందర్శించి అక్కడ పారిశుద్ధ్య పనులు ఎలా ఉంది గుర్తించి శుభ్రం చేయించాలన్నారు. గ్రామపంచాయతీలో అందుబాటులో బ్లీచింగ్ ఫౌడర్ ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ఈగలు, దోమలు బెడద ఎక్కువగా ఉంటుంది కనుక వాటిని నివారించే ప్రయత్నం చేయాలన్నారు. నీటి ట్యాంకులు శుభ్రం చేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు చేరువలో ఉండి అన్ని పనులు అయ్యేలా చూడాలని ఎలాంటి ఇబ్బందులు అయినపై అధికారులు దృష్టికి తీసుకుపోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు చేరువలో ఉండి అన్ని పనులు అయ్యేలా చూడాలని ఎలాంటి ఇబ్బందులు అయినా పై అధికారులు(ఎంపివో, ఎంపిడీవో)ల దృష్టికి తీసుకుపోవాలన్నారు.



# లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు జిల్లా ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఇతర రాష్ట్రాలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగిపొర్లుతున్నదని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరదల పట్ల జిల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండేందుకు సూచనలు సలహాలు చేశారు. లోతట్టు గ్రామాలతో పాటు వరద ముప్పు గురైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్యశాఖ అధికారులు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్న గృహాల వారిని వారి ఇండ్లను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని ఆయన కోరారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, సరస్సులలోకి చేపలవేటకు వెళ్లే మృత్యకారులు చేపలకోసం వెళ్ళవద్దని, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, జలపాతాల వద్దకు వారి ఆనందం కోసం సెల్ఫీలు తీయడానికి వెళ్లవద్దని అన్నారు. పై రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉదృతి పెరిగిందని, జిల్లాలోని ఏజెన్సీ మండలా లకు సంబంధించిన ప్రజలు వాగులు వంకలు దాటడానికి ప్రయత్నించ వద్దని తెలిపారు. జిల్లాలో ఎలాంటి విపత్తు ఎదురైనా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, అన్నిశాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాలని సూచించామని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరునాగారంలో కంట్రోల్ రూం సెల్ నెం.6309842395,08717.293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెం.18004257109ను సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లా ప్రజలందరూ ఈ వర్షాకాలంలో జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# తిరుపతిలో ములుగు జిల్లా విద్యార్థుల ప్రతిభ

**నృత్యంలో ప్రతిభ కనబరిచిన సంవిద**
**అవార్డు సర్టిఫికెట్ మెమొంటో అందజేత**
**అభినందించిన ఉపాధ్యాయ బృందం**

*ములుగు, జూలై 20, ప్రభాతవార్త :*



తిరుమల తిరుపతి నగరంలో భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక సమితి అమరావతి, తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన 24 వ వార్షిక పద్య నాటకములు, సాంఘిక నాటికలు, శాస్త్రీయ జానపద బృంద నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ములుగు పట్టణానికి చెందిన తపస్వి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో విద్యార్థులు ములుగు పట్టణానికి చెందిన రేండ్ల స్వాతి రాజు దంపతుల కూతురు రేండ్ల సంవిద పటేల్, రమేష్ రమ్య దంపతులు కూతురు జోషిత, తదితరులు నృత్య ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అభినయ్ ఆర్ట్స్, హనుమ అవార్డ్స్ ప్రతినిధులు ఆ విద్యార్థులకు మెమొంటో అవార్డు సర్టిఫికేట్లు అందజేశారు. కాగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధు మిత్రులు పాఠశాల ఉపాధ్యాయ బృందం సంవిద పటేల్ జోశిత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శ్వేత, మలిశెట్టి నాగేంద్ర, ప్రోగ్రాం, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**హసన్ పర్తి,ప్రభాతవార్త:** అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ ఆర్ధికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకునే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో సుమారు రూ.28లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను విడుదల చేసినట్లు వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తెలిపారు. అట్టి చెక్కులను హసన్ పర్తి మండల కేంద్రంలో సంస్కృతి విహార్‌లో శనివారం లబ్ధిదారులకు అందజేశారు. హనుమకొండ, కాజీపేటలతోపాటు నగరంలోని 55, 56, 65, 66వ డివిజన్‌లకు చెందిన 80 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశాడు. హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మని శేఖర్ రావు, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపలిన రఘు చందర్, శ్రీనివాస్ రెడ్డి, అజయ్, కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, సిరంగి సునీల్ కుమార్, గడ్డం శివారం ప్రసాద్, తంగళ్ళపల్లి తిరుపతి, నాగారం సంతోష్, ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, వీసం సురేందర్ రెడ్డి, పెద్దమ్మ నరసింహా రాములు, గొర్రె కిరణ్, హరిబాబు, పి.అశోక్, పోతరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకోసం పోరాడితే అక్రమ అరెస్టులు

బచ్చన్నపేట, జూలై 20 ప్రభాతవార్త :నిరుద్యోగుల కోసం పోరాడితే అక్రమ అరెస్టులు అని బీజెవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్ అన్నారు. నిరుద్యోగుల సమస్యల కోసం ధర్నాచౌక్ దగ్గర మహాధర్న ఏర్పాటు చేయడం జరిగింది. నిరుద్యోగులను పట్టించుకోని ఈ కాంగ్రెస్‌ప్రభుత్వంను ప్రశ్నించడం కోసం శనివారం ఏర్పాటు చేసిన ధర్నాకు వెళ్లకుండా బీజెవైఎం నాయకులను అరెస్టు చేయడం చాలా సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కక్కర్ల గణేష్, భాస్కర్, రాజశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలవల్ల ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలి

**-వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్**

*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*



శుక్రవారం రాత్రినుంచి కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ బానోతు రాజమహేంద్రనాయక్ ఆదేశించారు. శనివారం ఉదయం డీసీపీ రాజమహేంద్రనాయక్ జనగామ జిల్లాకేంద్రంలోని రంగప్పచెరువు, చీటకోడూరు డ్యాంతోపాటు గానుగుపహాడ్ గ్రామం వద్ద జనగామ- నర్మెట రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టిరోడ్డును సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ సీఐ రఘుపతిరెడ్డికి తగు సూచనలు సలహాలు చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ శుక్రవారం రాత్రినుంచి కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు పోలీసులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీపీతోపాటు సీఐ రఘుపతిరెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రభుత్వంపై జేఏసీ హర్షం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం రైతుల రుణమాఫీ నిధుల విడుదలకు జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హుస్నాబాద్ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పరిచిన 6 నెలలోనే రైతులకు మూడు విడతల్లో రుణమాఫీ నిధులు పంపిణీ చేయడం తెలంగాణ ప్రభుత్వానికి జేఏసీ నాయకుల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ డ్యాగల సారయ్య, మేకల వీరన్న, చెప్యాల ప్రభాకర్, డాక్టర్ యదులపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్, కొయ్యడ కొమురయ్య, వడ్డేపల్లి మల్లేశం, రేణిగుంట్ల బిక్షపతి, ఫ్రాన్సిస్ జగదీష్, లక్ష్మణ్ గౌడ్, రామ్ గోపాల్ రావు, వీర సోమయ్య, కోడెం ప్రభాకర్ తదితర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## దామెరలో పిల్లలకు అక్షరభ్యాసం చేసిన అంగన్వాడీ టీచర్లు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని దామెర గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట అనే కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయా అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేపించి గ్రామములో ప్రత్యేక ఆకర్షణలో నిలిచారు. వారితోపాటు పిల్లల తల్లిదండ్రులు గ్రామ కార్యదర్శి గణపతి ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు హాజరై పిల్లలకు అక్షరాభ్యాసం, వారి యొక్క ఎదుగుదల కోసం తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లకు పిల్లలను తప్పకుండా పంపించాలని, పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మిల్యాకారి గణపతి, ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందంతో పాటు అంగన్వాడీ టీచర్లు సాతూరి ప్రేమలత, హింగే త్రివేణి, ఎస్.శ్యామల, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య కారు ఢీకొని మహిళ మృతి

*వరంగల్ క్రైం, జులై 20, ప్రభాతవార్త:*



స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య కారు ఢీకొని మహిళ కలకొల్ల స్వప్న(40)మృతి చెందింది. శనివారంరాత్రి ఖాజీపేట మండలం మడికొండ వద్ద ప్రమాదవశాత్తు ఈఘటన జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు రాజయ్య కారును అతని డ్రైవర్ డ్రైవింగ్ చేస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే రాజయ్య కారు దిగి మహిళను చూసి కారును బాపూజీనగర్‌లో పెట్టి వెళ్లిపోయాడు.

# సమ్మక్క ప్రధాన పూజారి మృతి...!



శోకసంద్రంలో మేడారం పూజారులు, గ్రామస్తులు
దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గిరిజన కుటుంబాలు
పూజారులకు సరైన వైద్యం అందక ఏడాదికొకరు మృతి
ఎండోమెంట్ శాఖ నిర్లక్ష్యంతోనే పూజారులకు అందని వైద్యం
ఏడాదికొకరు మృతి చెందుతున్న వైనం
సమ్మక్క పూజారి అంత్యక్రియల్లో పాల్గొన్న పలు గ్రామాల గిరిజనులు
ఇటు కలెక్టర్‌గానీ, ఐటిడిఏ పీవోగానీ పరామర్శించకోపవడం విడ్డూరం

***మేడారం, జూలై 20, ప్రభాతవార్త:***

సమ్మక్క ప్రదాన పూజారి మల్లెల ముత్తయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతుడు ముత్తయ్య కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై స్థానికంగా వైద్యం అందలేదు. మెరుగైన వైద్యం కోసం చేతిలో డబ్బులు లేక నానా ఇబ్బందులు పడ్డారు. ఐనప్పటికీ ఆరోగ్యం కుదుట పడలేదు. సమ్మయ్య మృతిపై కుటుంబ సభ్యులు రోధన వర్ణణాతీతం. మహా జాతర అనంతరం కూడా ఆయన బాగానే ఉన్నారు.గత నెలలో దేవతల హుండీల ఆధాయం లెక్కింపు సమయంలో ఆరోగ్యంగానే ఉన్నారు. లెక్కింపు సమయంలో అందరితో కలిసి విధుల్లో పాల్గొన్నారు. ఉన్నట్లుండి మృతి చెందడంతో పూజారులంతా దిగ్భ్రాంతివ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క పూజారులు, సారలమ్మ పూజారులు దొడ్లలోని గోవిందరాజు పూజారులు, బయ్యక్కపేటలోని చందా వంశస్థులు, వీరి విషయం తెలియడంతో మేడారం చేరుకొని పూజారి కుటుంబాన్ని పరామర్శిచారు.

**చురుకైన వ్యక్తిగా ఉండేవారు:**

సమ్మక్క ప్రధాన పూజారి అయిన మల్లెల ముత్తయ్య చురుకైన వ్యక్తిగా ఉండేవారు. అలాంటి ఆయన ఉన్నట్లుండి ఆనారోగ్యానికి గురవడం ఆ కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నాయి. మరొక సమ్మక్క ప్రధాన



పూజారి అయిన సమ్మారావు కరోనా సమయంలో మృతి చెందారు. అతని పిల్లలు తొమ్మిదేళ్ల ఒకరు, ఆరేళ్ల ఒకరు ఉన్నారు. ఆలయం అర్చకులుగా ఆయన పనిచేశారు. మృతి చెందిన సమ్మారావు కుటుంబాన్ని ఇప్పటి వరకు కూడా అప్పటి ప్రభుత్వం ఆదుకోలేదు. మల్లెల ముత్తయ్య కుటుంబం కూడా ఆర్ధిక స్తోమత లేకనే సరైన వైద్యం అందించలేదు. జిల్లా కలెక్టర్‌కానీ, ఐటిడిఏ పీవో కానీ పరామర్శించి కుటుంబానికి చేయూతనివ్వాలని కోరుతున్నారు.

**ఏడాదికొక పూజారి మృతి చెందడం ఏమిటి ... ?**

దేవతల పూజారలలో ఏడాదికి ఒకరు మృతి చెందడం ఏమిటని పలు గ్రామాల ప్రజలు, పూజారుల కుటుంబాల వారు ఆందోళన చెందుతున్నారు. పూజారుల కుటుంబాలపై ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పూజారుల కుటుంబాల్లో ఆనారోగ్యానికి గురైతే సరైన వైద్యం అందించి ఆదోకోవాలని కోరుతున్నారు.

# కాళ్లు లేవు కనికరించండి

**-ఎమ్మెల్యేను వేడుకొన్న బాధితుడు**

***హసన్ పర్తి,ప్రభాతవార్త:***

రెండు కాళ్లు పనిచేయవు, సాయం చేసే దిక్కులేదు, పిల్లలను పోషించుకొనుటకు గోసపడుతున్న దివ్యాంగుడు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి తన గోడును వివరించాడు. గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 65వ డివిజన్ ఎల్లాపూర్‌కు చెందిన దేవరబోయిన లింగమూర్తి తనకు జరుగుతున్న అన్యాఆలను వివరిస్తూ వినతి పత్రం ఇవ్వడం అందరిని కలిచివేసింది. గత నెల రోజులు గ్రామానికి చెందిన బాష బోయిన రాజన్ బాబు, సాంబరాజు, కుమారస్వామి ముగ్గురు అన్నదమ్ములు తనను నానా రకాలుగా మానసిక ఇబ్బందులకు గురి చేస్తూ, తన జీవనోపాధి అయిన వ్యవసాయాన్ని కుంటూ పడేస్తున్నారని ఆవేదన చేశాడు. అనేక సార్లు తనపై



భౌతిక దాడులకు దిగినప్పటికీ స్థానిక పోలీసులు సైతం వారికే వత్తాసు పలికి తనకు అన్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే ముందు వాపోయాడు. భౌతిక దాడి విషయంలో కేసు పెట్టినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీనితో వారు మరింత రెచ్చిపోయి తనను వ్యవసాయం చేసుకోకుండా అడ్డుపడుతున్నారని, ఎలాగైనా వారి నుంచి రక్షణ కల్పించి, తన జీవనోపాధి అయిన వ్యవసాయం చేసుకునే విధంగా రక్షణ కల్పించాలని ఎమ్మెల్యేలు వేడుకున్నారు. దీనితో ఎమ్మెల్యే స్పందించి తప్పకుండా నీకు న్యాయం చేస్తామని, నీపై ఎవరు దాడి చేయకుండా స్థానిక పోలీసులను అప్రమత్తం చేస్తామని హామీ ఇచ్చాడు.

# ఎల్కతుర్తి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్ధికి చెవ్వు తెగి తీవ్ర గాయాలు

**-పరిమితికి మించి బస్సులో విద్యార్ధులను ఎక్కిస్తుండగా**

**సంఘటన చోటు చేసుకుంది**

***ప్రభాతవార్త ఎల్కతుర్తి:***

మండలంలోని ఇందిరానగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలల్లో జరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఎల్కేజి పాఠశాలకు సంబంధించిన బస్సు కు పరిమితికి మించి విద్యార్ధులను బస్సులో తరలిస్తుండగా ఓ విద్యార్ధి చెవికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే విషయమై తల్లిదండ్రులు యాజమాన్యంతో మాట్లాడితే.. దురుసుగా సమాదానం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల ప్రణయ్ అనే వ్యక్తి తన కూతురు కొమ్ముల భవిషశ్రీని యూకేజీలో చేర్పించాడు. ఎప్పటిలాగే స్కూల్‌కు వెళ్లిన భవిషశ్రీ క్లాసులు పూర్తయిన తర్వాత ఇంటికి తిరిగి వస్తూ వ్యాన్ ఎక్కే క్రమంలో మరో విద్యార్ధి బ్యాగ్ తగిలి చెవి పూర్తిగా తెగిపోయిందని, గమనించిన స్కూల్ సిబ్బంది



తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చే లోపు తీవ్రంగా రక్తం పోయింది. స్కూల్‌లో ఫస్ట్ ఎయిడ్ కిట్టు లేకపోవడం, బస్సులో పిల్లలపై పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. స్కూల్ వ్యాన్‌లో ముప్పై మందిని మాత్రమే తరలించాల్సి ఉండగా, డైబ్బై మందిని తరలిస్తున్నట్లు తల్లిదండ్రులు గుర్తించి, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, మీకు నచ్చింది చేసుకోండి అని దురుసుగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

# ఎమ్మెల్యే గారు రోడ్డు వేయండి

**-కాలనీవాసుల మొర**

**హసన్ పర్తి,ప్రభాతవార్త:** 66వ డివిజన్ హసన్ పర్తిలోని చత్రపతి కాలనీలో సీసీ రోడ్డు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీకి చెందిన రాయపురం అమరేందర్ గురువారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతిపత్రం ఇచ్చాడు. ప్రత్యేక చొరవ తీసుకొని వందలాది మందికి ఉపయోగపడే సీసీ రోడ్డును నిర్మించాలని ఆయన కోరాడు. తక్షణమే మున్సిపల్ అధికారులను కాలనీకి పంపించి తమ చిరకాల కోరిక అయినా సీసీ రోడ్డును పూర్తి చేయుటకు ఎమ్మెల్యే చొరవ చూపుతారని ఆశిస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# బెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డునందుకున్న వాహిద్, సాయి ప్రకాష్

***ఏటూర్‌నాగారం, జూలై 20, ప్రభాతవార్త:***



ఇంటర్నేషనల్ వైశ్య పెడరేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ 2024 అవార్డును మండల కేంద్రానికి చెందిన ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వాహిద్, చేయూత స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాష్‌లు శనివారం హైదరాబాదులోని ముషీరాబాద్ వైశ్య హోటల్ నందు జరిగిన 2024 అవార్డ్ ప్రదానోత్సవ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ మరియు ముషీరాబాద్ శాసన సభ్యులు గోపాల్‌లు ముఖ్య అతిధులుగా హాజరై వాహిద్, సాయి ప్రకాష్‌లను సన్మానించి సర్టిఫికెట్లు మరియు షీల్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంజి రాజమౌలి గుప్తా, ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్ధిక సాయం

***ఏటూర్‌నాగారం, జూలై 20, ప్రభాతవార్త:***

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని ఒడవాడకు చెందిన పానెం రాంబాబు మల్లూరు గ్రామానికి తన ద్విచక్రవాహనం పై వెళ్తుండగా ద్విచక్ర వాహనం ప్రమాదానికి శనివారం గురైంది. దీంతో రాంబాబుకు తీవ్ర గాయాలు కాగా, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నర్సింహారవు (లక్ష్మణ్ బాబు) వెంటనే స్పందించి తన సోదరుడు




ప్రదీప్‌రావును హాస్పిటల్‌కు పంపి రాంబాబు ఆరోగ్య పరిస్థితిని విచారించి చికిత్స నిమిత్తం ఆర్ధిక సాయం అందజేశారు.

# చెరువు కాదు మోడల్ పాఠశాలకు వెళ్లేదారి

**-నరక యాతన పడుతున్న విద్యార్ధులు**

**-సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** మండల పరిధిలోని ఇంద్రనగర్ గ్రామ శివారులో ఉన్న మోడల్ స్కూల్ రోడ్డు విషయంపై విద్యార్ధుల తల్లితండ్రులు మాట్లాడుతూ.. మోడల్ పాఠశాలకు వెళ్లే విద్యార్ధులు నరకయాతన పడుతున్నారని, మట్టి రోడ్డు వర్షాకాలం ప్రభావం చేత గుంతలు గుంతలుగా ఏర్పడి పిల్లలు నడవడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సంబంధిత



అధికారులు జిల్లా మండల విద్య అధికారులు తక్షణమే మరమ్మత్తు చేయించగలరని వారు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక డిప్యూటీ ఎమ్మార్వోకు ఎంపిడిఓ విన్నవించి వినతిపత్రం అందజేయడం జరిగిందని విద్యార్ధుల తల్లిదండ్రులు మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో హింగె భాస్కర్, హింగే రాజు, రమేష్, గొర్రె శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, మంకని చేరాలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలలో వరద సహాయక చర్యలు పరిశీలన

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**-విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొడానికి జిల్లా యంత్రాంగం సర్వం సన్నద్ధం...**
**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**
**-ఛతీష్ గడ్ సరిహద్దు గోదావరి పరివాహన ప్రాంతాలలో కలెక్టర్, ఎస్పీ పర్యటన**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వరద సహాయక క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి మారుమూల గ్రామాలలో పర్యటించడం జరిగిందని -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పర్యటించారు. మహాదేవ పూర్ మండలంలోని పెద్దంపేట వాగు వంతెనను పరిశీలించి అక్కడి నుండి జిల్లాలో అత్యవసర పరిస్థితులలో ఉపయోగించే వాటర్ బోట్ పని తీరును పరిశీలించి గోదావరిలో బోటులో ప్రయాణించి గోదావరి వరద ఉధృతిని



పరిశీ లించారు. అక్కడి నుండి ఛతీష్ ఘడ్ సరిహద్దు మారుమూల గ్రామమైన దమ్మూరులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో విస్తృ తంగా కురుస్తున్న వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలు సమస్యలను తెలుసు కోవడానికి మారుమూల ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని అన్నారు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు అధికారులకు నేరుగా తెలుసు కోవడంతో పాటు విపత్తుల సమయంలో యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇలాంటి పర్యటనల వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలు సమస్యలను తెలుసు కోవడానికి అవకాశం కలుగుతుందని, తద్వారా పరిష్క రించడానికి అవకాశం



కలుగుతుందని ఆయన తెలిపారు. విస్తారంగా కురు స్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలిమెల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, గిరివికాస్ పథకం ద్వారా బోర్లు మంజూరు చేసినప్పటికి త్రి పేస్ కరెంట్ సరఫరా లేదని, ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారని దమ్మూరు గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు తెలుపగా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో 65 లక్షల వ్యయంతో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు నిర్మాణం, కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో అధికారుల నివాసాల నిర్మాణాలకు స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపాలని రవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ...**

అత్యధిక వర్షపాతం నమోదవుతుందని జిల్లాలో గోదావరి నదితో పాటు ఇతర వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోనేందుకు జిల్లాలో 10 మంది సుశిక్షితులైన సిబ్బందితో వాటర్ బోట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అత్యవసర పరిస్థితులలో వాటర్ బోట్ ఉపయోగపడుతుందని రక్షణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు. దమ్మూరు లాంటి మారుమూల గ్రామంలో ప్రజలు తమ పిల్లలను ఉత్తమ చదువులు చదివించాలని బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. మంచి విద్యతోనే భవిష్యత్ బాగుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ గడ్డం రాంమోహన్ రెడ్డి, తహసీల్దార్ హేమ, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డి.ఈ సాయిలు, ఎస్.ఐ లు పవన్, తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్య

**-చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన జిల్లా కలెక్టర్**
**-ప్రతీ మూడవ శనివారం పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించాలి**
**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*బచ్చన్నపేట, జూలై 20 ప్రభాతవార్త :*

ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి చిన్నారుల అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనగా చిన్నారులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ పూలమొక్కను నాటి జ్యోతిప్రజ్వలన అనం తరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనేపథ్యంలో అంగన్‌వాడీలోని మూడేళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రీ ప్రైమరీ విద్యకు సంబ ంధించిన మెటీరియల్‌ను పరిశీలించి సంబంధిత టీచర్లను అభి నందించారు. ఈక్రమంలో బొమ్మరిల్లు, కార్నర్స్, ప్రొఫైల్‌బ్యాగ్స్, జూపార్కు వంటి ప్రీ ప్రైమరీ విద్యమెటీరియల్‌ను తనిఖీచేశారు. అదేవిధంగా చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి 3నుంచి 5ఏళ్ల వయసు పిల్లలు అంగన్‌వాడీలో ఉండాలన్నారు. వారికి ప్రీప్రైమరీ విద్యను అందించేందుకు శిక్షణ పూర్తయిన అంగన్‌వాడీ టీచర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. వార వారం కేంద్రానికి వచ్చి తమ పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు కొలతలను పర్యవేక్షించాలన్నారు. ఆరోగ్యలక్ష్మీ పథకం కింద అందించే పౌష్టికాహారం గురించి బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో శుచిరుచికరమైన



ఆహారాన్ని తీసుకుని తల్లిబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. అనంతరం మండలంలోని టీజీ మోడల్‌స్కూల్‌ను సందర్శించి అక్కడ నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజనంకింద విద్యార్థులకుఅ ందించే ఆహారాన్ని పర్యవేక్షించి నాణ్యమైన సరుకులతో నిత్యం పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు మెనూప్రకారం మంచి భోజనం అందించాలని సూచించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కింద ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అకాడమిక్‌కు సంబంధించి మార్కులను, మధ్యాహ్న భోజనం తయారీ పరిశీ లించాలన్నారు. ప్రతీనెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్ -టీచర్ సమావేశంలో పాఠశాల సమస్యలు ఏమైనా ఉంటే చర్చించి వాటిపై చరనయలు తీసుకోవాలని వివరించారు. అలాగే పేరెంట్-టీచర్ సమావేశంలో చర్చించే సమస్యలను పరిష్కరించి వాటికి సంబంధించిన రిజిస్టర్లను నిర్వ హించి వాటిలో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జయంతి, డీఈవో కె.రాము, జీసీడీఓ గౌసియాబేగం, సీడీపీవోరమాదేవి, తహసీల్దార్ విశాలాక్షి, నోడల్ అధికారి వెంకట్‌రెడినడ, డీటీ ఫణికిశోర్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సూపర్‌వైజర్ కవిత, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

### మండల సమాఖ్య బోర్డు ఏర్పాటు

*వెంకటాపూర్, జూలై 20, ప్రభాతవార్త :*




ములుగు జిల్లా వెంకటాపూర్ వెన్నెల మండల సమాఖ్య బోర్డును అధికారులు స్పందించి వెంటనే ఏర్పాటు చేశారు. కనిపించినా నిర్లక్ష్యం పేరున వార్త దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన సంబంధిత వెన్నెల మండల సమాఖ్య అధికారులు తిరిగి బోర్డును ఏర్పాటు చేశారు.

## వర్షంతో జనజీవనం అతలాకుతలం

*పరకాల- ప్రభాతవార్త:*

గత రెండు రోజులుగా వాతావరణంలో పూర్తిగా మార్పులు చోటు చేసుకోవడంతో పాటు శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పరకాల ప్రాంతంలో జన జీవనం అతలాకుతలమైంది. శుక్రవారం రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు మధ్య మధ్యన విరామమిస్తూ వర్షం కురిసింది. అయితే శుక్రవారం రాత్రి నుంచి కురిసిన వర్షం శనివారం నాడు కూడా కొనసాగుతుంది. శుక్రవారం రాత్రి కొంత భారీగానే వర్షం కురిసినప్పటికీ శనివారం రోజంతా ముసురు ఉండటంతో జలు ఎక్కువ శాతం ఇళ్లకే పరిమితమైనారు. శుక్రవారం ఉదయం నుంచే వాతావరణం చల్లగా మారడం మొదలైన వర్షం శనివారం సాయంత్రం కూడా కొనసాగుతుండటంతో ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. వర్షానికి, చలికి తట్టుకునే ఏర్పాట్లు చేసుకున్నారు. మరి ముఖ్యంగా పురాతన పెంకుటిండ్లు ప్రమాదరక స్థితికి చేరుకున్నాయి.

## యువత చెడు వ్యవసనాలకు బానిస కావొద్దు

*ములుగు క్రైమ్, జూలై 20, ప్రభాతవార్త :*

ప్రభుత్వ నిషేదిత గంజాయి తాగుతున్నారనే సమాచారంతో ఉన్నత



అధికారుల ఆదేశాల మేరకే తేదీ 19.07.2024న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రుపట్ల గ్రామ శివారులో పొలాలవైపు వెళ్ళే దారిలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ నిషేదిత గంజాయి త్రాగుతున్నారనే సమాచారంతో పేరూర్ ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ తన సిబ్బందితో ఆటు అక్కడికి వెళ్లారు. ఎనిమిది మంది వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించారు. వారు పోలీసులను చూసి పారిపోవు ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకొనివారి తెలిపారు. జ్వ గణేష్, మారబోయిన శివరామకృష్ణ,దాట్ల శ్రావణ్ కుమార్‌తో పాటు మరొక ఐదుగురు ఉన్నారని తెలిపారు. వారిని తనికి చేయగా వారి వద్ద 168 గ్రాముల నిషేదిత గంజాయి దొరికింది. ఈ ఎనిమిది మందికి గంజాయి త్రాగే అలవాటు ఉందని, ఈ అలవాటు ద్వారా అందరూ స్నేహితులు అయ్యారని తెలపినారు. వీరిపై కేసు నమోదు చేసి వెంకటాపురం సిఐ బండారి కుమార్ విచారణ చేస్తున్నారు. పట్టుబడిన నిందితుల నుండి 168 గ్రాముల గంజాయి, స్మార్ట్ మొబైల్ ఫోన్లు 7, కీప్యాడ్ మొబైల్ ఫోన్1 స్వాధీనం చేసుకున్నారు. యువత చెడువ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ బండారి కుమార్ తెలిపారు. అదేవిధంగా గంజాయి గురించి సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడునని తెలిపారు.

## రుణాలతో ఆర్థికంగా ఎదగాలి

### టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

*ఐనవోలు,ప్రభాతవార్త*

వ్యవసాయ పెట్టుబడి కోసం తీసుకున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోని రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకంలో భాగంగా నందనం సొసైటీ పరిధిలో గల పలు గ్రామాలకు చెందిన రైతులు తీసుకున్న పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది.



శనివారం మండల కేంద్రంలో గల డిసిసి బ్యాంకులో మళ్లీ తిరిగి సదరు 41మంది రైతులకు రూ.25లక్షల 86వేల కొత్త పంట రుణా లను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డారు. కార్య క్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి,బీర్రు పద్మ కుమార స్వామి, ఏలేంద్ర, కుమార్, సంపత్‌రావు,డిసిసిబి మేనేజర్ శ్రవణ్,బ్యాంకు సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు అప్రపమత్తంగా వుండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, జులై 20, ప్రభాతవార్త :*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోలీస్ అధికారులు అప్రపమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. వర్షాల కారణం వాగులు, చెరువుల్లో, పెద్ద స్థాయిలో వరద నీరు వస్తుండడంతో ముందస్తు జాగ్రత్తగా పోలీస్ కమిషీనర్ పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వరద నీరు ప్రవహించే వాగులు, చెరువులపై పోలీసులు దృష్టి పెట్టాలని అధికారులు వాగుల్లో నీటి ప్రవాహంపై పోలీస్ అధికారులు క్షేరత స్థాయిలో సంద ర్శించి వరద నీటి ప్రాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ముఖ్యంగా ట్రైసిటీతో పాటు గ్రామాల్లో గతంలో ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించి.. ఒక వేళ ఈ వర్షాలకు నివాస ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశాలు వుంటే అధికారులు తీసుకోవాల్సి న ముందస్తు జాగ్రత్తలతో పాటు సంబంధిత ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.



# కానరాని 24వ డివిజన్ కార్పొరేటర్

### స్థానిక సమస్యలు పట్టని కార్పొరేటర్
### స్వలాభం కోసమే పార్టీ మార్పు
### భార్య కార్పొరేటర్.. పెత్తనమంతా భర్తదే
### సమస్యలతో డివిజన్ ప్రజలు అయోమయం

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 20, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 24వ డివిజన్ కార్పొరేటర్ గత రెండున్నర సంవత్సరాల్లో దాదాపు పట్టుమని 10 నెలలు కూడా డివిజన్ సమస్యలపైన దృష్టి సారించ లేదు కదా కనీసం ఏనాడు డివిజన్‌లోని సమస్యలు పట్టించుకోలేదని స్థానికులు మండి పడుతున్నారు. ఆ పది నెలలు కూడా భార్య కార్పొరేటర్ అయినప్పటికి భర్తదే హవా. అధికారికంగా పెత్తనం చెలాయించేవాడని డివిజన్ ప్రజలు చెప్పలేక చెబుతున్నారు. ఆమె కార్పొరేటర్‌గా గెలిచిన కొన్ని నెలలకే అనుకోని సందర్భంలో భర్త అత్యాచారం కేసులో జైలుపాలు అయ్యాడు. మళ్లీ వారి కుటుంబ కలహాలతోనే దాదాపు రెండు సంవత్సరాలు గడిచాయని ఏ నాడు డివిజన్ సమస్యలను పట్టించుకోలేదని స్థానిక ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. గత ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలిచి టిఆర్ఎస్ పార్టీలోనూ, ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరిన తర్వాత కేవలం పార్టీ సమావేశాల్లో లేదా బల్దియా కౌన్సిల్ సమావేశాల్లో తప్ప మరి ఏనాడు కార్పొరేటర్ కాన రాలేదని వివాదాల అనంతరం కుడా భర్త అడపా, దడపా కనిపించే వాడని డివిజన్ వాసులు అంటున్నారు. ఇక మరికొంతమంది అయితే తమ డివిజన్‌కు కార్పొరేటర్ అసలు ఉన్నారా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీలో గెలిచిన కొన్ని నెలలకే డివిజన్ కార్పొరేటర్ భర్త వివాదాల్లోకి ఎక్కడం అప్పట్లో ఈ వివాదం రాష్ట్రమంతా సంచలనం సృష్టించింది. ఐనప్పటికీ వారిని నమ్మి ఓటేసిన ప్రజలను వారినే నమ్ముకున్న ఎన్నికల్లో పని చేసిన స్థానిక నాయకులను, కార్యకర్తలను గాలికి వదిలేసి కేవలం తన వివాదాల నుంచి బయట పడేందుకు అధికార పార్టీలో చేరడం జరి గిందనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరినప్పటికీ డివిజన్ సమస్యలను గాలికి వదిలేసి డివిజన్‌ను పట్టించు కోవడం లేదని డివిజన్ నాయకులు, కార్యకర్తల మధ్య చర్చలు జోరుగా సాగుతున్నాయి.

**డివిజన్‌లో సిసి రోడ్డు అస్తవ్యస్థం**

డివిజన్‌లోని కాలనీల్లో రోడ్లు అస్తవ్యస్థంగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు కార్పొరేటర్ ఇంటి ముందే రోడ్డు పరిస్థితి అస్తవ్యస్థంగా ఉందంటే ఇక డివిజన్ పరిస్థితి చెప్పనక్కర లేదు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో కనీసం డివిజన్‌లోని పలు కాలనీల్లో అంతర్గత సిసి రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు, శిథిలావస్థకు చేరిన నివాస గృహాలు, పారిశుధ్య సమస్య, స్థానిక సమస్య లతో పాటు డివిజన్‌లో అనేక సమస్యలు నెలకొన్నాయని ప్రజలు అంటు న్నారు. వాటిని పట్టించుకునే నాధుడే లేడని, ఎవరికి చెప్పుకోవాలో తెలియక స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది జిల్లా మంత్రి అయిన కొండా సురేఖ ఆధ్వర్యంలో అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇప్పటికైనా సదరు కార్పొరేటర్ స్పందించి డివిజన్ అభివృద్ధి, స్థానిక సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన బల్దియా అధికారులు

### హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టిఎల్‌లో హడావిడిగా సాగిన కూల్చివేతలు
### నిరసన తెలిపిన డివిజన్ ప్రజలు
### కూల్చడం సరికాదన్న స్థానిక కార్పొరేటర్

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 20, ప్రభాతవార్త*

హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్సు ఆధ్వర్యంలో బల్దియా పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసులు వారి సహకారంతో శనివారం ఉదయం తెల్లవారు జామునే వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలైన 28 ఏసీ షెడ్లతో పాటు 78 ప్రహారి గోడలను తొలగించడం జరిగింది. గ్రేటర్ వరంగల్ సిటి ప్లానర్ వెంకన్న సారధ్యంలో భద్రకాళి బండ్ సమీపంలోని ఎఫ్‌టిఎల్ పరిధిలో గల నిర్మాణాలైన జయ నర్సింగ్ కాలేజీ నుంచి భద్రకాళి బండ్ వరకు, సంతోషిమాత కాలనీ, నుంచి బొందివాగు నాలా వరకు ఎఫ్‌టిఎల్ పరిధిలోని ఉన్న ఎసీ షెడ్స్, కాంపౌండ్ వాల్స్ తొలగించడం జరిగిందని అధికారులు తెలిపారు. వివరాల్లోకెళ్తే.. వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్‌లోని బఫర్ జోన్ ముంపు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై విశ్రాంత ఆచార్య ఎం.పాండురంగారావు హైకోర్టులో పిటిషన్ ఆధారంగా చీఫ్ జస్టిస్ ఆలోకరాధే, జస్టిస్ జి.అనిల్ కుమార్ చెరువు ప్రాంతాల్లో నిర్మించిన నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇటీవల ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్, కుడా వైస్ చైర్మన్‌లకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఆర్డర్ల ఆధారంగానే




బల్దియాకు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలను శనివారం తెల్లవారు జామున కూల్చివేశారు

**స్థానికుల నిరసన**

1997లో టిడిపి ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇచ్చారని కొన్ని ఏండ్లుగా ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకుని ఇక్కడ గూడు ఏర్పరుచుకుని కూలి నాలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని ప్రభుత్వాలు మారినా తమ తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని శనివారం ఉదయాన్నే కొంతమంది పేద, మధ్య తరగతి వారు పైసాపైసా కూడపెట్టుకుని కొన్న స్థలాల్లో కట్టుకున్న నిర్మాణాలను కూల్చివేయడం సరికాదని వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఎన్టీఆర్ నగర్, సంతోషిమాత గుడి పరిధి కాలనీ వాసులందరూ 12 మోరీల వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపారు. స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌తో పాటు పార్టీలకతీతంగా పలువురు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి బండ్ ప్రాంత అధ్యక్షులు మర్రి రవీందర్, డివిజన్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## కాకతీయ మెగా టెక్స్‌టైల్ నిర్వాసితులకు టౌన్ షిప్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్య శారద

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 20, ప్రభాతవార్త :*

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ భూములు ఇచ్చిన నిర్వాసితులకు టౌన్‌షిన్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ భూసేకరణ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు భూముల అప్పజెప్పిన నిర్వా సితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో ఆదేశించిన విధంగా టౌన్షిప్ ఏర్పాటుచేసి అందులో అవసరమైన మౌలిక సదు పాయాలైన పాఠశాల, కమ్యూనిటీ హాల్, ప్లేగ్రౌండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మ్యాప్ లను కూడా సిద్ధం చేసి సమర్పించాలని ఇరిగేషన్, టిజిఐఐసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆర్డీవో కృష్ణవేణి, టిజిఐఐసీ జోనల్ మేనేజర్ అజ్మీరస్వామి ఈఈ సునీత, జిల్లాఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, నటరాజ్ గీసుకొండ తహసీల్దార్లు రియాజుద్దీన్, సంగెం తహసీల్దార్ రాజ్ కుమార్ ఇరిగేషన్ పాల్గొన్నారు.

## 'వార్త' ఎఫెక్ట్...

### -బిసి బాలికల వసతి గృహా సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా...
### -జిల్లా సంక్షేమ అధికారి శైలజ

*గణపురం, జూలై 20, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలోని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని జిల్లా సంక్షేమ అధికారి శైలజ అన్నారు. వార్త దినపత్రికలో గణపురం బీసీ సంక్షేమ వసతి గృహంపై పర్యవేక్షణ కరువు అనే శీర్షిక రావడంతో శనివారం బీసీ జిల్లా సంక్షేమ అధికారి శైలజ తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్నటువంటి సమస్యలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హాస్టల్‌లో ఉన్నటువంటి విద్యార్థినిలను ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తెలియజేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ...పాఠశాలలో కొన్ని డార్మెంటరీపై పెచ్చులు కూలి నీరు కురవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సిసి కెమెరాలు మంచి నీటి వసతి తదితర సమస్యలపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తాత్కాలికంగా నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. వసతి గృహం పరిస్థితులను మరోసారి కలెక్టర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న వార్డెన్‌ను పూర్తిస్థాయిలో గణపురం వసతి గృహానికి నియమించేందుకు ప్రయత్నం చేస్తానని శైలజ అన్నారు.

## సబ్‌ప్లాన్ నిధులు విడుదల చేయాలి

*చిన్నగూడూరు,జూలై20,ప్రభాతవార్త*



గత ప్రభుత్వంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేసిన వారికి మంజూరైన ఎస్సి,ఎస్టి కార్పోరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని చిన్న గూడూరు మండల సేవలాల్‌సేన అధ్యక్షుడు బాధావత్ సురేష్ శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతనంగా ఎస్సి,ఎస్టి కార్పోరేషన్ రుణాలను మంజూరు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా అన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఎస్సీ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఎస్సీ ఎస్టీ (పీసీఆర్ అండ్ పీవోఏ) యాక్టు 1989కింద జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 14 ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు



నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జనగామ నియోజకవర్గానికి చెందినవి 10, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించినవి నాలుగు నమోదైనట్లు వివరించారు. ఈ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే ఈ కేసుల విషయంలో విచారణను వేగవంతం చేయాలని సంబంధిత విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఈ కేసుల పరిష్కారంలో విధించే పరిహారానికి సంబంధించిన పూర్తి నివేదికను పదిహేను రోజుల్లోసమర్పించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతీనెలా 30న పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని, ప్రతీ మూడునెలలకోసారి జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష జరపాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి కె.దయానంద రాణి, డీసీఎస్ఓ రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఈవో కె.రాము, అన్నిడివిజన్‌ల పోలీసు, విజిలెన్స్ అధికారులు, సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# జనగామ ఆర్‌టీసీ డిపో మేనేజర్‌గా స్వాతి

*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*



జనగామ టీజీఎస్‌ఆర్‌టీసీ డిపో మేనేజర్‌గా ఎస్.స్వాతి శనివారం నూతనంగా బాధ్యతలను చేపట్టారు. జనగామ డిపో మేనేజర్‌గా పనిచేసిన జ్యోత్స్న బదిలీపై వరంగల్-2 డిపోకు వెళ్లగా ఆమె స్థానంలో సికింద్రాబాద్ నుంచి డిపో మేనేజర్‌గా స్వాతి బాధ్యతలను తీసుకున్నారు. ఈసందర్భంగా బాధ్యతలు తీసుకున్న స్వాతి మాట్లాడుతూ జనగామ డిపో అభివృద్ధికి ప్రతీ ఒక్క ఉద్యోగి సహకరించి అంకిత భావంతో పనిచేయాలని ఆమె కోరారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి వార కళ్యాణం

*చిల్పూరు, జూలై 20 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని కన్నులార తిలకించి దర్శనం చేసుకున్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు మిడివెల్లి జ్యోతి సంజీవ్, కుమారస్వామి కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*బచ్చన్నపేట, జూలై 20 ప్రభాతవార్త :*

రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండులక్షల రుణమాఫీ అమలుచేస్తుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కవ్యశ్రీరెడ్డి, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్షరూపాయలు మాత్రమే అమలుచేసిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలుచేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆగస్టు 15లోగా మిగతా లక్షరూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండా అన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని లక్షరూపాయల లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికి మాఫీ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బమ్మెరలో అంగన్‌వాడీ బాట కార్యక్రమం

*పాలకుర్తి, జూలై 20 ప్రభాతవార్త :*



మండలంలోని బమ్మెర గ్రామంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభాస్యం నిర్వహించారు. ఈసందర్భంగా గృహసందర్శన ర్యాలీ చివరి రోజు అక్షరాభాస్యం చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమానికి రాపాక సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు 30మంది పిల్లలకు పలకలు అందించారు. 0నుంచి 8సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వారి ఎదుగుదలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అందుకోసం అందరూ అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సత్యనారాయణ తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.మల్లేశ్వరి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, హెచ్‌ఎం యుపీఎస్ హెచ్‌ఎం స్కూల్ టీచర్స్, ఆశలు, ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లు భిక్షం, తార, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ముఖాల్లో ఆనందం

**- అన్నదాతల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ముజమ**

**- జిల్లాలో రూ.149.35కోట్ల రుణమాఫీ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త :*

రైతన్న ముఖాల్లో ఆనందంవెల్లు విరిస్తున్నది... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చిందంటూ జిల్లా రైతాంగం సంతోషం వ్యక్తంచేస్తున్నది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ రుణమాఫీ పథకాన్ని ప్రారంభించింది. లక్షలోపు రుణమాఫీ ప్రక్రియ జిల్లాలో కొనసాగుతున్నది. ఈ క్రమంలో లక్షలోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ అయినట్లు ఫోన్లకు బ్యాంకు మెసేజ్‌లతోపాటు వారి ఖాతాల్లోకి నగదు జమ అవుతున్నట్లు సమాచారం వస్తుండడంతో సంబరపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టెలో పొందుపర్చిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నదని జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు. మొదట మహిళలకు ఫ్రీ బస్సుప్రయాణం, ఆ తరువాతజీరో కరెంటుబిల్లు, ప్రస్తుతం రైతన్నకు రుణమాఫీ పథకం ఇలా ఒక్కొక్కటిగా అమ లు చేస్తున్నదని ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారు.

**- జిల్లాలో రూ.149.35కోట్ల రుణమాఫీ..:**

ప్రభుత్వం రుణమాఫీ పథకం ద్వారా ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతన్నలకు ఆర్థిక ఆసరా లభించినట్లవుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆకాంక్షించారు. ఈసందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల సర్కార్ రుణమాఫీ పథకాన్ని ప్రారంభించగా జిల్లాలో రూ.149.35కోట్ల రునం మాఫీ అయినట్లు తెలిపారు. వానాకాలం పంట రుణాలకు మరోసారి చేయూత ఇచ్చినట్లు అయినయందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను అన్నదాతలు, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రుణమాఫీ పథకంలో ఏ సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకరావాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో భాగంగా 26,373మంది రైతుకుటుంబాలకు చెందిన రుణఖాతాల్లోకి రూ.149.35కోట్ల రుణమాఫీ సొమ్మును ప్రభుత్వం జమచేసిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఘనపూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 10,927రైతు కుటుంబాలకు, జనగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 7,373రైతుకుటుంబాలకు, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన మూడు మండలాల్లో 8,073రైతుకుటుంబాల ఖాతాల్లోకి రుణమాఫీ నగదు జమ అయినట్లు తెలిపారు. రైతు రుణమాఫీకి పాసుపుస్తకాలు మాత్రమే ముఖ్యమని, రేషన్‌కార్డు కాదని ప్రభుత్వం స్పష్టంగా తెలిపిందన్నారు. జిల్లాలో రుణమాఫీ సంబరాలు రాష్ట్రంలో అధికంగా రైతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. అలాంటి రైతు సంక్షేమానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీఠం వేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్ని సవాళ్లు ఎదురైనా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను రుణమాఫీతో నిజం చేస్తామని ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి రేవంత్‌రెడ్డి రుణమాఫీని మంజూరు చేశారని పలువురు నాయకులు,కార్యకర్తలు చెబుతున్నారు. ఈనేపథ్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.

**- రుణమాఫీ సొమ్ముతో కూతుర్ని పైచదువులు చదివిస్తా..: కునుసోతు రమేష్ (మం:కొడకండ్ల, లక్ష్మక్కపల్లి)**

నాకు 1.37 ఎకరాల పొలం ఉంది. మొత్తం రూ.90వేలు రుణమాఫీ పొందాను, రుణమాఫీ సొమ్ముతో కుమార్తె పై చదువులు చదివిస్తా. ఎన్నికల హామీని సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తుండడం సంతోషంగా ఉంది.

**- రుణమాఫీ కోసం చాలా రోజులు ఎదురుచూశాం..: చెన్నూరు శివలింగం (సే.ఘన్‌పూర్ -శివునిపల్లి)**

రుణమాఫీకోసం చాలా రోజులు ఎదురుచూశాం. ఎంతో సంతోషంగా ఉంది. నాకు 0.24ఎకరాలు పొలం ఉంది. నాకు రూ.22వేలు రుణమాఫీ అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనిపించుకుంది.

**- కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది..: గుగులోతు బిందు(చిల్పూరు-రాజవరం)**



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకు న్నారు. రుణమాఫీ చేయడం సంతోషంగా ఉంది. మాకు 1.01ఎకరాలు ఉంది. రూ.45,905రుణ మాఫీ పొందాం. చాలా సంతోషంగాఉంది. నమ్మకాన్ని నిలబెట్టుకున్న ప్రభుత్వానికి హృదయకపూర్వక ధన్యవాదాలు. సరైన సమయంలో ఈసహాయాన్ని అందించారు.

**-చాలా సంతోషంగా ఉంది..: బొమ్మెన శ్రీనివాస్ (బచ్చన్నపేట)**

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీని నెరవేర్చడం సంతోషంగా ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం. పంట పెట్టుబడికి సాయం అందడం మహదానంగా ఉంది. నాకు రెండెకరాల పొలం ఉంది. మొత్తం రూ.60వేలు రుణమాఫీ అయ్యింది.

# రోడ్డు వేశారు... సైడు కాలువ నిర్మించడం మరిచారు

**-ఇళ్లలోకి వరద నీరు**

**-గ్రామస్తుల ఇబ్బందులు**

**-పట్టించుకోని అధికారులు**

*చెన్నారావుపేట, జులై 20, ప్రభాతవార్త*

ఎలాంటి ప్లాన్ లేకుండా రోడ్డు వేశారు గానీ సైడ్ కాలవలు నిర్మించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని కల్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులె ఎండి బాషమియా, పరికి మధుకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల వేసిన సీసీ రోడ్డు కారణంగా సైడు కాలువలు పూర్తిగా కూడడంతో అకాల



వర్షానికి ఇంట్లోకి నీళ్లు చేరిన బాధితుడు ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి భవిష్యత్ కార్యచరణ లేకుండా లాబార్జనే ద్యేయంగా ఇష్టానుసారంగా సీసీ రోడ్లు నిర్మించి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. రోడ్డు నిర్మాణం జరిగే ముందు సైడు కాలవలు నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదా అన్నారు. తక్షణమే సైడు కాలవలు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అసలైన వర్షాకాలం ఇక ముందుందని ఇప్పటికైనా అధికారులు మేలుకొని సైడు కాలవలు నిర్మించి లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు పోగుల అశోక్, ఊడుగుల రాజు, కుక్కల రాజు, సతీష్, గుల్లపల్లి మధు, గుడిగంటి అనిల్, ఇరమల రాజు, సమ్మెట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రీస్కూల్ విద్యార్థులకు అక్షరాభ్యాసం

*నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త*



అమ్మబాట- అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ విద్యార్థులకు క్రొత్త పలకలు ఇచ్చి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో అంగన్వాడీ కేంద్రం ఉండి పాఠశాల టైం టేబుల్ ప్రకారం అంగన్వాడీ కేంద్రం నడపడం వల్ల అంగన్వాడీ కేంద్రంలో 35 మంది పూర్వ ప్రాథమిక విద్యా పిల్లలు ఉన్నారని, ప్రభుత్వం నుండి యూనిఫామ్ కూడా అందజేస్తారని ఒక పూట భోజనం, గ్రుడ్డు, స్నాక్స్ తో పాటు ఆట పాటల ద్వారా విద్యను నేర్పించడబడుతుందని దీనిని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాఠశాలకు అనుబంధంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం నుండి ఈ సంవత్సరం ఒకటవ తరగతిలో 15మంది పిల్లలను జాయిన్ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, అంగన్వాడీ టీచర్ నల్లా భారతి, ఏఎల్ఎంఎస్సి సభ్యురాలు క్యాతం తేజలు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్వాడీ టీచర్ ఎండి గౌసియా, ఆయా సునీత, తల్లులు హరిత, లక్ష్మి, శ్వేత, నూరుస్, అనీసా కౌసర్ పిల్లలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*దుగ్గొండి, జులై 20, ప్రభాతవార్త*

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన కందికొండ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని శనివారం పరామర్శించి ఓదార్చారు. దుగ్గొండి హైస్కూల్ 2003- 2004 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి తోటి స్నేహితుని కుటుంబానికి భార్య స్వప్న, కుమార్తెలు, సాయిప్రియ, తేజలను కలిసి ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకొని రూపాయలు 22500 ఆర్థిక సహాయం అందజేశారు. అశోక్, కందికొండ చింటు, బి. అశోక్, సుమన్, చిరంజీవి, రమేష్, రాజు, కోటి, రాజేందర్, వీరయ్య, రాధిక, స్వప్న, సంధ్యారాణి, అనిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## హత్యఘటనపై దర్యాప్తు కొనసాగుతుంది

**-పదహారు చింతల్‌తండాను సందర్శించిన సీపీ**

*చెన్నారావుపేట, జులై 20, ప్రభాతవార్త*



ప్రేమోన్మాది హత్య ఘటనను పోలీస్ యంత్రాంగం ఎంతో సీరియస్‌గా తీసుకొని మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. హత్య ఘటన జరిగిన మండలంలోని పదహారుచింతల్‌తండాను సీపీ శనివారం సందర్శించారు. బాధిత కుటుంబాన్ని బంధువులను తండావాసులతో మాట్లాడి వారికి మనోధైర్యం కల్పించారు. అలాగే నింధితుడు తిరిగిన ప్రాంతం ఇంటి పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసులు అప్రమత్తం కావడం జరిగిందన్నారు. వెంటనే నింధితున్ని అదుపులోకి తీసుకొన రిమాండ్‌కు తరళించడం జరిగిందన్నారు. అంతేగాక ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హత్యకు సంబంధించి నింధితుడికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారిని వదిలిపెట్టమన్నారు. ఏమాత్రం అనుమానం ఉన్న వారిపై విచారణ కొనసాగుతుందన్నారు. ఎలాంటి అనుమానిత వ్యక్తులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

**-పోలీస్టేషన్ తనిఖీ....:** పోలీస్ కమీషనర్ అంతకు ముందు చెన్నారావుపేట పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే స్టేషన్‌పై సెక్యూరిటీ గార్డు ఉండే చోటకు వెళ్లి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకున్నారు. సిబ్బందికి సంబందించిన రిజిస్టర్లు, స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబందించిన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడటమే పోలీసుల కర్తవ్యమన్నారు. ప్రస్తుతం మండలానికి సంబందించిన ఎలాంటి ఇబ్బందికర సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో తాము ప్రజల పక్షాన ఉంటామన్నారు. గంజాయి, మత్తువంటి వ్యసనాలను అదుపుచేసుందుకు కృషి చేస్తున్నామన్నారు. కాగా పోలీస్టేషన్‌ను జిల్లాలోనే ఆదర్శంగా ఉండేలా చూడాలని సీపీ ఎస్ఐ గూడ అరుణ్, సిబ్బందికి సూచించారు. నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నెక్కొండ, సీఐ చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ సమావేశాలలో ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించండి

*నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన పథకాలు మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆసరా ఫించిండ్లు, ఏక కాలంలో రైతులకు రికార్డ్ స్థాయిలో 2 లక్షల రుణమాఫీ చేస్తూ దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం ఐనటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీనం ఆపాయింటెడ్ డేట్‌ను కూడా టీజీఎస్ ఆర్టీసీ కార్మికులకు కానుకగా అందించి ఆర్టీసీ కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐఎన్టీయూసీ-స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ) నర్సంపేట డిపో నాయకుడు గొలనుకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి శనివారం పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులందరు బలంగా కోరుకున్నారని, ఆ కల నెరవేరడంతో ఆర్టీసీ కుటుంబాలు సైతం పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. 90శాతం



పూర్తి అయ్యి, అడుగు దూరంలోనున్న ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్ కోసం యావత్తు తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ప్రతి రోజు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.

కావున ఈ నెల 23 మంగళవారం నుండి జరుగు అసెంబ్లీ సమావేశాలలో విలీనం అపాయింటెడ్ డేట్‌ను ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ మేరకు ప్రకటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కుటుంబాలు జీవితాంతం ఋణపడి ఉంటాయని వేణు అన్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

*దుగ్గొండి, జులై 20, ప్రభాతవార్త*



గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం పేరెంట్స్, టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు ఇంటివద్ద చదువుకునేటప్పుడు టీవీ, సెల్‌ఫోన్ ఆఫ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్నభోజనం పాఠ్యపుస్తకాలు, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ధీటుగా కృషి చేస్తారన్నారు. విద్యార్థులకు ఆటపాటల ద్వారా భోదిస్తారన్నారు. విద్యార్థులు ఇంటివద్ద చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కే.అహ్మద్, కే.సుశీల, విజయలక్ష్మి, జనార్ధన్, రజిని, జుమ్మలాల్, లీలావతి, కిరణ్‌కుమార్, కరుణ, అరుణ, మహేష్, సంధ్యారాణి, పీఈడీ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జీవవైవిద్య పరిరక్షణ అందరి బాధ్యత

*నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త*

విద్యార్థులు వాతావరణ జీవణ నైపుణ్యాన్ని జీవ వైవిద్య పరిరక్షణ కోసం కృషి చేయాలని ప్రముఖ పర్యావరణవేత్త సీడబ్ల్యూసీ సభ్యులు కజంపురం దామోదర్ అన్నారు. శనివారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటక్షన్ కౌన్సిల్ హనుమకొండ ఆధ్వర్యంలో సంస్కర వికాస శిక్షణ కార్యక్రమంలో మండలంలోని గురిజాల హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు జీ.రాంచందర్‌రావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు సన్మార్గంలో నడుచుకోవాలని ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి తీసుకోవాలన్నారు. పెద్దల పట్ల, గురువుల పట్ల దేశం పట్ల సమాజం పట్ల గౌరవ భావం కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదువుకొని ప్రయోజకులైన పౌరులుగా ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన కోసం ప్రణాళిక బద్దంగా ముందుకు పోతే సాధించలేనిది ఏది లేదన్నారు. రిటైర్డ్ డీఎస్పీ దామోదర్ నర్సయ్య మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమిస్తే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతామన్నారు. ప్రస్తుత సమయంలో వాతావరణ సమతౌల్యత వాతావరణ పరిరక్షణ ఎంతో ఎంతో ప్రాముఖ్యమని దీనిని విద్యార్థులు గమణించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ప్రధాన కార్యదర్శి పేరాల యుగేందర్, ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు అర్పిత, పి.చంద్రశేఖర్, రాయబోస్, రవికుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ ఎక్స్‌రే మిషన్‌ను ప్రారంభించిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, జూలై20, (ప్రభాతవార్త)

భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ ఎక్స్ రే మిషన్‌ను శనివారం జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపును సేవా అధ్యక్షురాలు సయ్యద్ జామ బేగంతో కలిసి సింగరేణి జీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 45 సంవత్సరాల వయస్సు కన్నా ఎక్కువ వయస్సు కలిగిన మహిళా ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబంలోని మహిళలకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ డాక్టర్లచే ఉచిత



స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశ్యం మహిళలలో ప్రాథమిక దశలో ఈ వ్యాధి నిర్ధారణ చేయటం కోసం క్యాంపు ఎంతో దోహదపడుతుందన్నారు. కాగా శనివారం క్యాంపుకు 110 మంది మహిళలు హాజరైనట్లు ఆసుపత్రి ఏసిఎంఒ డాక్టర్ పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు డాక్టర్ శ్రావణకుమారి, సీఎంఒఏఐ అధ్యక్షులు టివెంకట్రామిరెడ్డి, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ, ప్రాజెక్టు ఆఫీసర్ బిక్షమయ్య, సివిల్ ఇంజనీర్ బాలరాజు, డివైపీఎం శ్యాంప్రసాద్, యూనియన్ నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు సురేష్, గోపికృష్ణ, మెట్రిన్ శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

## కేటికే 5వ గనిని సందర్శించిన సేఫ్టీ అవార్డు కమిటీ

భూపాలపల్లి, జూలై20, (ప్రభాతవార్త)



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిని ఆలిండియా మైన్స్ సేఫ్టీ అవార్డు కమిటీ చైర్మన్ బి వెంకన్న (డిడిఎంఎస్ మైనింగ్ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్) శనివారం తన కమిటీ సభ్యులతో కలసి సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా నాలుగు గనులను ఆలిండియా మైన్స్ సేఫ్టీ అవార్డుల కోసం ఎంపిక కావటం అభినందించదగిన విషయం అన్నారు. అందులో భూపాలపల్లి ఏరియాకు చెందిన కేటికే 5వ గని ఉందన్నారు. కేటికే 5వ గనిలో తీసుకుంటున్న రక్షణ పద్ధతులను, బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ప్రదేశాలను, రికార్డుల ద్వారా గని అధికారులు కమిటీ సభ్యులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనురాగ్ శేఖర్ దూబే, రవీంద్ర పి గత్వార్, మనోరంజన్ మహలి, సురేష్‌మూర్తి, డాక్టర్ రితేష్, ఏరియా ఎస్ఓటుజిఎం టి వెంకట్రామిరెడ్డి, గ్రూప్ ఆఫ్ ఏజంట్ రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జీవీఎల్ ప్రసాద్, యాక్టింగ్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలి

**-జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి రఫీ**

గణపురం, జూలై 20, (ప్రభాతవార్త)



జూలై 26,27,28 తేదీల్లో హైదరాబాద్ ఎల్‌బి నగర్‌లోని కేబిఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి రఫీ విజ్ఞప్తి చేశారు. శనివారం గణపురం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు అందరూ హాజరై విజయవంతం చేయాలని రఫీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపరాజు, రాజు నెరెళ్ల శ్రీనివాస్ కొండు మల్లేష్, గణపురం మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి షేక్ మదార్, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ మోరే రాజు, నాగపురి శ్రీనివాస్ గౌడ్, వడ్డేపల్లి శ్రీను, అంకం రాజు, అరిగే జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అలుగువాగును పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

కాటారం, జూలై 20, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం-విలాసాగర్ గ్రామాల మధ్యలో గల అలుగువాగును కాటారం మండల ప్రత్యేక అధికారి సంజీవరావు పరిశీలించారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్‌కు సూచించారు. వారివెంట ఎంపీడీవో అడ్డూరి బాబు ఎంపీఓ ఉపేంద్రయ్య కాటారం ఎస్సై అభినవ్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-తహసీల్దార్ రవికుమార్**

**-ఎంపీడీఓ శ్యామ్ సుందర్**

మల్హర్‌రావు, జూలై 20, (ప్రభాతవార్త)



మండల వ్యాప్తంగా గడిచిన రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల తహసీల్దార్ రవికుమార్ మరియు ఎంపీడీవో శ్యాంసుందర్‌తో కలిసి మానేరు పరివాహక ప్రాంతమైన తాడిచెర్ల, మల్లారం, పీవీ నగర్, వల్లెంకుంట తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో ప్రవహిస్తున్న మానేరు మరియు అరెవాగు, బొగ్గుల వాగు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవ్వరు వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని, విద్యుత్ స్తంభాలకు, శిథిలావస్థ ఇండ్లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా వివిధ గ్రామాల పరిధిలో ఉన్న చెరువుల నీటి మట్టాలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

## గణపురం సొసైటీలో చాలా మంది రైతులకు వర్తించని రుణమాఫీ

**-సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచెంద్రారెడ్డి**

**-రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలి**

గణపురం, జూలై 20, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని సొసైటీలో చాలామంది రైతులకు రుణమాఫీ వర్తించలేదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ అమలు చేయడంలో పెట్టిన షరతులతో చాలా మంది రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గణపురం మండలంలోని సొసైటీలో ఏఒక్క రైతుకు రుణమాఫీ జరగలేదని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి, చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే రాజకీయాలు పక్కనపెట్టి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో పోరాడాలని అన్నారు. లేని పక్షంలో ఆగస్టు 15 తర్వాత రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఉపరితల గనిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

**-తుఫాన్ నేపథ్యంలో తీవ్ర నష్టం**

మల్హర్‌రావు, జూలై 20, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కాపురం గ్రామంలో ఏఎంఆర్ సంస్థ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనిలో గడచిన రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షానికి బొగ్గు ఉత్పత్తి మరియు మట్టి వెలికితీత పనులు పూర్తిగా నిలిచిపోయాయి.దీంతో 1.30 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు 6వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిందని ఏఎంఆర్ అధికారులు తెలిపారు. ఉపరితల గనిలో చేరిన వర్షపు నీరును భారీ మోటర్ల సహాయంతో ఎప్పటికప్పుడు పైకి తరలిస్తున్నారు.

జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హర్‌రావు,రేగొండ

## నేడు గురుపౌర్ణమి మహోత్సవం

భూపాలపల్లి, జూలై20, (ప్రభాతవార్త)

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం గురుపౌర్ణమి పర్వదినంను పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించటనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ ట్రస్ట్, అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం 5.30 నుండి 8.30 వరకు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, ఇందులో భాగంగా హోమం, మంగళస్నానం, ప్రత్యేక అభిషేకం అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మహాఅన్నదానం నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## వర్షాల కారణంగా మంత్రుల పర్యటన రద్దు

భూపాలపల్లి, జూలై20, (ప్రభాతవార్త)

ఈనెల 21న భూపాలపల్లి నియోజక వర్గ పర్యటనకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటన కురుస్తున్న వర్షాల కారణంగా రద్దు చేసినట్లు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు శనివారం ప్రకటించారు. ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, ఎంపీ కడియం కావ్యలు నియోజక వర్గంలోని కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎంపిడీవో, ఎంఆర్ఓ కార్యాలయ భవన నిర్మాణా లకు శంకుస్థాపనతో పాటు గణపురం మండలంలోని గాంధీనగర్, మైలారం గ్రామాల శివారులోని గుట్టలలో సుమారు 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన, అదే విధంగా భూపాలపల్లి కలెక్టరేట్‌లోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్ జరగాల్సి ఉందన్నారు. కాగా ఎడతెరపి లేకుండా కురు స్తున్న వర్షాల కారణంగా మంత్రుల కార్యక్రమం రద్దు చేసినట్లు వెల్లడించారు.

## జలదిగ్బంధంలో అటవీ గ్రామాలు...!

**-ఉప్పొంగుతున్న వాగులు, వంకలు**

మహాముత్తారం, జూలై 20, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని పోలారం-ఉట్లపల్లి గ్రామాల మధ్య లోలెవల్ కల్వర్ట్ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పై నుండి నీరు ప్రవహిస్తుండడంతో గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో ఉన్నారు. అదేవిధంగా మండలంలోని రెడ్డిపల్లి గ్రామ ప్రజలు రాకపోకలు లేక ఎక్కడివారు అక్కడే ఉన్నారు. కనుకునూర్, కొత్తూరు, పాతూరు గ్రామాల మధ్య గల ఈరవాగు ఉప్పొంగడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మదుపోని వాగు ఉప్పొంగడంతో రెడ్డిపల్లి గ్రామం జలదిగ్బంధంలో లోతట్టు గ్రామాలకు రవాణా ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచనలు చేపడుతున్నారు. కాగా మరో రెండు రోజులు పాటు ఇలాగే వర్షాలు కురిస్తే మరిన్ని అటవీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి నిత్యావసరాలు దొరకక తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఎదురుకాక తప్పదు.

## ఎస్సికాలనీలో వరద నీరు తొలగింపు

కాటారం, జూలై 20, (ప్రభాతవార్త)



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాటారం మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో వరద నీరు డ్రైనేజిలలో నిండిపోవడంతో జేసీబి సహాయంతో కందకాన్ని తీసి వరద నీటిని తొలగింపజేసినట్లు కాటారం పంచాయతీ కార్యదర్శి షబీర్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వర్షాకాలం నేపథ్యంలో చెత్తను డ్రైనేజీలలో వేయవద్దని అన్నారు. డ్రైనేజీలల్లో చెత్తను, ఇతరత్రా వ్యర్థాలను వేయడం మూలంగా వస్తున్న వరద నీరు వెళ్లకుండా నిలిస్తుందన్నారు. తద్వారా నీరు నిలిచి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరు డ్రైనేజీలలో వేయకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు ఉన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**-సిపిఐ(ఎం)మండల కార్యదర్శి దుండి వీరన్న**

మరిపెడ,జూలై20,(ప్రభాతవార్త)

అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి ఇంటికొక్కంటికి రూ.10లక్షల బడ్జెట్ విడుదల చేయాలని సిపిఐ(ఎం)మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామశాఖ అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం నియంతలా వ్యవహరించి ప్రజా ఉద్యమాలను అణిచివేసిందని ఆరోపించారు. తద్వారా గత ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పారన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలన్నారు.



రాష్ట్రంలో నిధులు లేవని కొరత ఉందనే మాటలతో కాలం గడుపొద్దని గత ప్రభుత్వం ఊరించి ఆశపెట్టి ప్రజలను మోసగించిందని ఆ పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకరావొద్దన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి అకౌంట్లో రూ.2500 వేయాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికల హామీల అమలు కోసం సిపిఐ(ఎం) నిరంతరం ప్రజల పక్షానా పోరాడుతుందన్నారు. స్థానిక పరిపాలనకు వివిధ గ్రామాలకు అధికారులను ఇంచార్జ్‌లుగా కేటాయించినా బాధ్యతగా పనిచేయడం లేదని కొన్ని సందర్భాల్లో ఆయా శాఖ అధికారులను కలవడానికి వెళ్లిన అందుబాటులో ఉండడం లేదని సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే పరిపాలన వ్యవస్థను మెరుగుపరుచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు నందిపాటి వెంకన్న, జిన్న లచ్చయ్య, గ్రామ నాయకులు ఎర్ర వెంకన్న, కామెంల్ల వెంకన్న, జినక సైదులు, జినక రామ్మూర్తి, జిన్నా మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, జినక సుజాత, జినక శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు కూలీల రేట్లు పెంచాలి

**-రోజు కూలి రూ.600ఇవ్వాలి**

**-పుల్లూరు దేవయ్య**

మరిపెడ,జూలై20,(ప్రభాతవార్త)



పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు పుల్లూరు దేవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో కూలీల రేట్ల పెంపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేవయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎండనక వాననకా చలికి భరించి రోజుకు 8గంటల నుండి 10గంటల వరకు శ్రమిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నా కూలీల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని, ప్రభుత్వ పాలకులు మారుతున్నా రెక్కాడితేగాని డొక్కాడని కూలీల బ్రతుకులు మారడం లేదన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో వేతనాలు పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్ వేసి దాన్ని అమలు చేయలేదన్నారు. నూతన ప్రభుత్వం అయినా పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవో సవరించి కూలీ రేట్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తప్పెట్ల వెంకటయ్య, వీరమ్మ, రాములమ్మ, చెన్నమ్మ, నర్సమ్మ, లక్ష్మణ్, రామన్న, ప్రశాంత్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్లో రెడ్ కలర్ డే సంబరాలు

మహబూబాబాద్ రూరల్,జూలై20,(ప్రభాతవార్త)



పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్లో ప్రీప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు యాజమాన్యం రెడ్ కలర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మధు మాట్లాడుతూ ప్రీప్రైమరి పిల్లల్లో ప్రాథమిక రంగుల భావన వారి మదిలో బలంగా నాటుకపోయే విధంగా ప్రతిమాసం ఒక కలర్ యొక్క భావన ఏర్పర్చడమే లక్ష్యంగా ఈ మాసంలో రెడ్‌కాలర్ డే నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలు నూతన ఉత్తేజంతో విద్యార్థి నైపుణ్యాన్ని పెంపొందించుకొని భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవడానికి ఇదొక సదవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, డిజిఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, ప్రీప్రైమరి ఇంచార్జ్ షహనాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి

బయ్యారం,జూలై20,(ప్రభాతవార్త)

మండలంలోని జగ్గుతండా పంచాయతీ పరిధిలోని బంజరతండా గ్రామ నివాసి ఇస్లావత్ దళ్‌సింగ్(34)గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ శనివారం ఉదయం 11గంటల సమయంలో మృతిచెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం దళ్‌సింగ్‌ను చికిత్స కోసం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడన్నారు. మృతునికి గత సంవత్సరమే వివాహం కాగా భార్య, ఆరు నెలల బాబు ఉన్నారు.

## గ్రామపంచాయతీ పరిశుభ్రత నా బాధ్యత

**-పంచాయతీ కార్యదర్శి శాంతకుమారి**

బయ్యారం,జూలై20,(ప్రభాతవార్త)



మండలంలోని నర్సతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల సమస్యలను పంచాయతీ కార్యదర్శి శాంతకుమారి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గ్రామాల్లో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండడం వలన రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని నీరు నిల్వ ఉండడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని గ్రామ ప్రజలు సమస్యను కార్యదర్శికి చెప్పడంతో వెంటనే స్పందించిన కార్యదర్శి గ్రామ సిబ్బందితో సమస్యను పరిష్కరించారు. తొమ్మిది నెలలుగా గ్రామ పంచాయతికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో కార్యదర్శి తన సొంత ఖర్చులతో గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటుంది. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా సమస్యల పరిష్కారంలో నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శి ముందుంటున్నారు.

## బీజెపిని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలి

**-ఆదిలాబాద్ ఎం.పి గోడం నగేష్**

మహబూబాబాద్,జూలై20,(ప్రభాతవార్త)



భారతీయ జనతాపార్టీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలని ఆదిలాబాద్ బిజెపి ఎం.పి గోడం నగేష్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడికే దక్కుతుందన్నారు. బిజెపి పార్టీ మూడవ సారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేశారని ఎన్‌డిఏ అధికారంలో ఉన్నన్ని రోజులు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చే ప్రసక్తేలేదన్నారు. ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు యాప సీతయ్య, మాజీ ఎంపి సీతారాంనాయక్, ఉపేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగ్యతండా(బి)లో ఈసిసిఈడే వేడుకలు

కురవి,జూలై20,(ప్రభాతవార్త)

మండలంలోని బలపాల శివారు లింగ్యతండాలో అంగన్వాడి 1, 2 సెంటర్లలో శనివారం ఈసిసిఈడే నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్లు కుమారి, దేవమనిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్‌కు దీటుగా అంగన్వాడి సెంటర్లలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పిల్లలను అంగన్వాడికి పంపిస్తే మానసికంగా పిల్లల్లో వికాసం పెంపొందుతుందని అన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయాలు విజయ, కోమటి, తండా ప్రజలు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఉపాధ్యాయులకు సన్మానం

మహబూబాబాద్ రూరల్,జూలై20,(ప్రభాతవార్త)



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీ, పదోన్నతుల్లో భాగంగా శనివారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండలంలోని వేంనూరు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బానోత్ భాగ్య స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందగా వీరితో పాటు రాచకొండ ఉపేందర్, కొడెం శ్రీనివాస్, ఎదునూరి అశోక్, ధరావత్ వీరన్న, మంజుల, శ్రీలతలు బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి ఉపేందర్ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చాలా కాలంగా పాఠశాలలోని విద్యార్థులకు సేవలందించారని, అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి దోహదపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌కుమార్, స్వామినాథబాబు, వెంకటేశ్వర్లు, భోజస్, సుధాకర్, ప్రసాద్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయి


మహబూబాబాద్‌రూరల్,జూలై20,(ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని మండలంలోని మాధాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రులు ప్రధాన భూమిక పోషించాలన్నారు. పాఠశాలల్లో డిజిటల్ పానెల్స్‌తో విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలు తొలగిపోవాలని, ఉన్నత విద్యావంతులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారన్నారు. విద్యార్థులందరూ ఇంటింటా చదువుల పంట యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రతి విద్యార్థికి ఇంట్లో రీడింగ్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రతినెలా జరిగే సమావేశానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తొడుసు వీరలక్ష్మి, స్నేహలత, నాగయ్య, రమాదేవి, సౌభాగ్య, సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తులారం ప్రాజెక్టు మత్తడి

బయ్యారం,జూలై20,(ప్రభాతవార్త)



మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల, ఏజెన్సీలో ఎగువన కురిసిన వర్షాలకు ఎగువన ఉన్న ఊడుగుల వాగు, దయ్యాల వాగుల ద్వారా ఉధృతంగా వరద నీరు ప్రవహించడంతో శనివారం తులారం ప్రాజెక్టు మత్తడి పారింది. దీంతో చుట్టుప్రక్కల గ్రామాల వారు ఇతర పర్యాటకులు అధిక సంఖ్యలో విచ్చేసి సందడిచేస్తున్నారు. అదేవిధంగా మొట్లతిమ్మాపురం, రామచంద్రాపురంరోడ్డు మధ్యలో ఊడుగుల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రెవెన్యూ అధికారులు ముందస్తు జాగ్రత్తగా గ్రామానికి రాకపోకలను నిలిపివేశారు.

## ఆపద సమయంలో 100కు డయల్ చేయండి

### -కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్

*మల్హర్‌రావు, జూలై 20, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా గడిచిన రెండు రోజులు నుండి తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రజలు ఎవరు బయటకు రాకూడదని, పాత శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదని, మానేరు మరియు వాగులు, చెరువులలో చేపల వేటకు వెల్లడం, ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రవాహాన్ని దాటడం లాంటి చర్యలు చేయకూడదని, విద్యుత్ స్తంబాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు.

## గార్లగడ్డ తండా పాఠశాలలో ఉపాధ్యాయుడికి వీడ్కోలు సన్మానం

*నర్సంపేట, జూలై 20, ప్రభతవార్త*



ఎంపిపిఎస్ గార్లగడ్డ తండా పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు ధరావత్ రవి అధ్యక్షతన ధరావత్ వీరన్నకి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇందులో భాగంగా ఇటుకలపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమాదేవి మరియు రాజుపేట హైస్కూల్ హెడ్మాస్టర్ మంగ్య మాట్లాడుతూ వీరన్న సేవలు చిరస్మరణీయం మరియు అతను ఇటింటికి వెళ్లి విద్యార్థులను తీసుకొచ్చి విద్యాబుద్ధులు నేర్పి మంచి క్రమశిక్షణ మరియు సమయపాలనతో పాటు విద్యార్ధులకు ఎలాంటి లోటు లేకుండా విద్యార్థులను తీర్చిదిద్దడమైనది కానీ ఉపాధ్యాయుడికి బదిలీ అనేది తప్పనిసరి కాబట్టి వేరే పాఠశాలకు వెళ్లడం జరిగింది. ఇక్కడ ఏ విధంగా అయితే పిల్లల్ని బోధించారో అక్కడ కూడా అదేవిధంగా బోధించాలని విద్యార్థులను చక్కగా తయారు చేసి ఉత్తములుగా తీర్చిదిద్దాలి చెప్పడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధరావత్ రవి, రాధా టీచర్, సాంబయ్య, ఎంపిడివో స్టాఫ్, ఏపిపిసి చైర్మన్ కమల, కోమల, మాజీ విద్యా కమిటీ చైర్మన్ బద్రు, ఎంపిటిసి వీరన్న, యూత్ ప్రెసిడెంట్ సురేష్, పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడి టీచర్, ఆయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలి

*నర్సంపేట,జులై 20, ప్రభాతవార్త*



ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని నర్సంపేట ఎంఆర్వో బి. రాజేష్‌కి వినతిపత్రం అందించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ, వరంగల్ జిల్లా అధ్యక్షులు పోన్నం మొగిలి ముదిరాజ్, ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర ఇంచార్జ్ శానబోయిన రాజ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మెమోరండం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొదుపరిచిన విధంగా అభయహస్తంలో భాగంగా ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జివో నెం.15 తేదీ 19-02-2009లో ముదిరాజు, ముత్తరాశి, తెనుగోళ్ల బీసీ డీ నుండి బీసీ ఏలోకి పునరుద్ధరణ చేసి తక్షనమే దానిని బీసీ ఏలోకి మార్చడం జరగాలన్నారు. ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000కోట్లు నిదులు కేటాయించాలని అన్నారు. చెరువులు కుంటలపై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. ముదిరాజులకు రాజకీయంగా ప్రాతినిధ్యం పెంచడానికి త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్‌లకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు ఫోల్ అమర్ చంద్, నర్సంపేట మండల అధ్యక్షులు నూనె నర్సయ్య, దుగ్గొండి, అధ్యక్షుడు పల్లె రమేష్, చెన్నారావుపేట అధ్యక్షుడు విజయరామరాజు, పట్టణ నాయకులు నాయిని వేణుచందర్, మౌటం రవి, వేమ స్వామి, బొల్ల స్వామి, కొలువుల వెంకన్న, పొలబోయిన కట్టయ్య, దండు రవి, అల్లే రాజు, గడ్డం నర్సయ్య, పెండ్యాల బిక్షపతి, స్వామి, బీమగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దుగ్గొండి, జులై 20, ప్రభాతవార్త*



రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వారు హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వర్షం కురుస్తున్న సమయంలో ప్రజలు రైతులు, చెట్లక్రింద, కరెంటు పోల్ క్రింద, విద్యుత్ తీగల క్రింద నివసించరాదన్నారు. పశువులను చెట్ల క్రింద విద్యుత్ పోల్స్ క్రింద కట్టివేయకూడదన్నారు. వాగులు ఎక్కువగా ప్రవహించే సమయంలో వాగులను దాటవద్దన్నారు. చెరువులు, మత్తడి పోసే సమయంలో ప్రజలు చాపల కోసం అని నీటిలోకి దిగకూడదన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివసించరాదన్నారు. ప్రజలు నీటితో ఎలాంటి సాహసం చేయకూడదన్నారు. వాగులు, పొంగి చెరువు కట్టలు తెగి చెట్లు పడిపోయినా విద్యుత్ స్థంబాలు కూలిపోయినా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయినా వెంటనే పోలీసులకు అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు తెలియపరచాలన్నారు.

## దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

*గార్ల, జులై20 ప్రభాతవార్త:*



గత10 సంవత్సరాల కాలంలో బిజెపి పార్టి ఆద్వర్యంలో మోది ప్రభుత్వం దేశాన్ని అన్నిరంగాల్లో పురోగతిని సాధింపచేసి ఆర్ధికంగా అభివృద్ధి భాటలో పయనింపచేయడంమే కాక భవిష్యత్‌లో మరింత అభివృద్ధి సాధించి ప్రపంచంలో దేశాన్ని అగ్రగామిగా నిలపడం బిజెపితోనే సాధ్యమని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడెం నగేష్, మహబూబాబాద్ మాజి పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. శనివారం స్థానిక ఏవిఆర్ పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా బిజెపి పార్టి సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. దేశంలో 60యేండ్ల కాంగ్రేస్ పాలనలో దేశంలో అన్నిరంగాల్లో జరిగిన అభివృద్ధి శూన్యమే కాక రైతులకు ఒరిగింది ఏమిలేదన్నారు. కేంద్రంలో మోది అధికారంలో 2018 నుండి భూమివిస్థీరణంతో సంబందం లేకుండా ఇప్పటివరకు దేశంలో 12కోట్లమంది రైతులకు 60వేలకోట్ల రూపాయలు ఆర్ధిక సహాయంగా అందించారని పెర్కొన్నారు. అవినీతి రహితదేశంగా భారతదేశాన్ని నిలపాలనే లక్ష్యంగా విజన్‌తో పాలనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టి ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమవుతు అతితక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసం కోల్పోయారని, రానున్న 2029 రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. గార్లపెద్దచెరువు శిఖంభూమి కబ్జాకు గురిఅవుతున్నా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం విచారకరమని విమర్శించారు. పెద్దచెరువు కబ్జాదారుల కోరలనుండి కాపాడేందుకు బిజిపి పార్టి పోరాటం సాగిస్తుందని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు యాపసీతయ్య, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు శశివర్ధన్‌రెడ్డి, పెంటయ్య, రాష్ట్రమైనార్టి కార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, జిల్లా అద్యక్షులు యలమంచలి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మహిళా మోర్చా అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి, ధర్మారెడ్డి కొప్పుల శంకర్, హిందూభారతి శ్రీనివాస్, కెహ్మాన్, వెంకటరెడ్డి, మండల అద్యక్షులు జంపాలశ్రీను, సుమలత, దేవా, హరి, వీర్యా, అజ్మీరరాము, రాజేష్‌గౌడ్, శివకృష్ణ, బుచ్చిబాబు, దేవేందర్, చిరంజీవి, తదితరులున్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలు అమ్మ ఒడిలాంటివి

*గార్ల, జులై20 ప్రభాతవార్త:*

పిల్లలకు అక్షరాల నేర్పుకు అంగన్‌వాడి కేంద్రాలు ఆరోగ్య వాతావరణాన్ని కలిగిస్తు అమ్మమాటగా అంగన్‌వాడి కేంద్రాలు అమ్మఒడిని తపిస్తుందని సంబోధిస్తు అంగన్‌వాడి సూపర్‌వైజర్ సంపూర్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పుట్టకోట, దంపకం బజార్ అంగన్‌వాడి కేంద్రాలలో అమ్మమాట అంగన్‌వాడి భాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రాధమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు వీరన్న, అంగన్‌వాడి టీచర్లతో కలిసి పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలకు పలకలపై అక్షరాలు దిద్దబెట్టి పిల్లలతో రాయించారు. అంగన్‌వాడి కేంద్రాలకు పిల్లలు సంతోషంగా సంబరంగా వచ్చేందుకు సానుకూల వాతావరణాన్ని కల్పించాలని, అమ్మఒడిని తపించేలా పిల్లలను చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు సరస్వతి, సరిత, కృష్ణకుమారి, శ్రీలక్ష్మి, ఆయాలు కళావతి, పిల్లల తల్లులు, పిల్లలు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## సిఎం రిలీఫ్ పండ్ చెక్కుల అందచేత

*నర్సింహులపేట, జూలై 20, ప్రభాతవార్త*



ఉమ్మడి మండలంలోని ప్రస్తుత నర్సింహులపేట, దంతాలపల్లి మండలాలకు చెందిన సిఎం రిలీఫ్ పండ్ 10మంది లబ్దిదారులకు ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సహాకారంతో రూ. 3లక్షల 28వేల చెక్కులను అందచేసినట్లు మాజీ సర్పంచ్ బండ బిక్షంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని కౌంసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన పిండి వెంకటలక్ష్మికి రూ. 39వేలు, కొమ్ములవంచ గ్రామానికి చెందిన రాధికకు రూ. 60వేలు, పెద్దనాగారం గ్రామానికి చెందిన యాదగిరికి రూ. 18వేలు, శరత్‌కు రూ. 13వేల 5వందలు, కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మమతకు రూ. 22వేల 5వందలు, దంతాలపల్లి గ్రామానికి చెందిన నెమ్మది ఉమకు రూ. 18వేలు, పెద్దనాగారం గ్రామానికి చెందిన రజితకు రూ. 17వేల 5వందలు, ఎస్‌కె పరీనా బేగానికి రూ. 60వేలు, బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన యాకలక్ష్మికి రూ. 19వేలు, జగన్‌కు రూ. 60వేల విలువైన చెక్కులను అందచేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, నర్సా రెడ్డి, మిర్యాల వెంకన్న, రామన్న, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలితీసేందుకే అక్షరతోవ

*నర్సింహులపేట,జూలై 20, ప్రభాతవార్త*



విద్యార్థుల్లో అంతర్గతంగా దాడిఉన్న సృజనాత్మకతను వెలితీసేందుకే అక్షరతోవ సాహితీ సంస్థ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎచ్ఎం బొబ్బిళ్ళపాటి రామోహ్మాన్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎచ్ఎం అధ్యక్షతన నిర్వహించిన కార్యశాలను ఉద్దేశించి మాట్లాడుతే మార్పును కోరుకునేది అది కథ, కవిత, పాట రచన ఏదైనా అక్షరతోవతొనే సాద్యమౌతుందన్నారు. విద్యార్ధులు వైవిద్యంగా అలోచిస్తే మన మనస్సులోనుంచే కథ, కవిత, పాట రచనలు పుట్టుకోస్తాయని, ఈ దిశలో విద్యార్దులు మేదశక్తికి పదనుపెట్టాలని సూచించారు. గత ఆరు సంవత్సరాలుగా విద్యార్దుల్లో సాహిత్య జిజ్ఞాసను పెంపొందిస్తున్న అక్షరతోవ సంస్దను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ పోటీలో మనోజ్

*చిన్నగూడూరు,జూలై20,ప్రభాతవార్త*

చిన్నగూడూరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు గునిగంటి మనోజ్ శనివారం నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు తనకు మద్ధతు ఇవ్వాలని కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

### -2003-04పదవ తరగతి విద్యార్థుల ఔదార్యం

*మల్హర్‌రావు, జూలై 20, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో 2003-04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి తమతో పాటు చదువుకుని ఇటీవల అకాల మరణం చెందిన తీప్పని ప్రవీణ్ కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. ప్రవీన్ కుటుంబాన్ని పరామర్శించిన పదవ తరగతి స్నేహితులు 15000వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్ని ఉదయ్, బూడిద సతీష్, ఈర్ల రవి పాల్గొన్నారు.

# ముగ్గురు గంజాయి నేరస్తుల అరెస్టు

## కేయూ ఇన్స్పెక్టర్ సంజీవ్



*వరంగల్ క్రైమ్, జూలై 20, ప్రభాతవార్త :*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద సుమారు రూ.30 వేల విలువ గల 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు కేయూ ఇన్స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. శనివారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్లో కేయూ ఇన్స్పెక్టర్ సంజీవ్ వివరాలు వెల్లడించారు. కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై రాజుకుమార్ పోలీస్ సిబ్బందికి ఈ నెల 19న కాకతీయ యూనివర్సిటీ కాంపౌండ్ గోడ మీద ఐదుగురు యువకులు అనుమానస్పదంగా కనిపించారు. దీంతో ఎస్సై రాజుకుమార్ వారి వద్దకు వెళ్లి విచారించగా వారు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొనే ప్రయత్నం చేయగా ఇద్దరు అక్కడి నుంచి తప్పించుకొని పారిపోయారు. పోలీసులకు చిక్కిన మంద సాయి, గణేష్, ఇనుగాల సన్ని, దుంపేటి రాకేష్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించి వారి వద్ద సుమారు రూ. 30 వేల విలువగల 1.2 కిలోల గంజాయి మూడు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. పరారీలోఉన్న మిగిలిన ఇద్దరు నిందితులను త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపర్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా కేయూ ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మీద ఉక్కు పాదం మోపడం కోసం దానిని నివారించడం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, ఇతర మత్తుపదార్థాలను నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ కృషి చేస్తుందని తెలిపారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అందరు గంజాయి నిర్మూలనతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కేసు దర్యాప్తులో అత్యంత ప్రతిభ కనబరిచి నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన ఎస్సై ఉ రాజ్ కుమార్, రామ్‌చరణ్, పోలీస్ సిబ్బంది సారంగపాని, శ్యామ్ రాజ్, రజనికుమార్, సతీష్ కుమార్‌లను కేయూ ఇన్స్పెక్టర్ సంజీవ్ అభినందించారు.

## భారీగా గంజాయి పట్టివేత

## అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

## రూ.11లక్షల 20వేల ఎండు గంజాయి స్వాధీనం : ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



*తొర్రూరు, జూలై 20, ప్రభాతవార్త*

అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పట్టుకుని అంతరాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ...తొర్రూరు రూరల్ ఎస్సై పోలీసు సిబ్బందితో కలిసి శివారు దుబ్బతండాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలేరో వాహనం స్పీడుగా వస్తుండగా పోలీసులకు అనుమానం వచ్చి వాహనాన్ని ఆపగా అందులోని నల్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా అదుపులోకి తీసుకుని అందులో పరిశీలించగా 33ఎండు గంజాయి ప్యాకేట్లు గుర్తించడంతో వారిని విచారించగా గత కొంతకాలం నుండి ప్రభుత్వ నిషేదిత గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు తరచుగా ఒరిస్సా నుండి తీసుకొచ్చి తెలంగాణలో అమ్ముకుంటున్నామని తెలిపారు. అదేవిదంగా శనివారం గంజాయి ప్యాకేట్లను ఒరిస్సా నుండి తీసుకుని రాజమండ్రి, విజయవాడ, కోదాడ, సూర్యపేటకు దంతాలపల్లి మీదుగా హైద్రాబాద్ వెళ్తుండగా తొర్రూరు ఎస్సై జగదీష్ ఆధ్వర్యంలో చారచక్యంగా వ్యవహరించి గంజాయితోపాటు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్దనుండి 60కేజిల ఎండు గంజాయిని, 4మొబైల్ ఫోన్లు, గంజాయి తరలించడానికి ఉపయోగించిన ఏపి 39జి3761 నెంబర్ కల బొలెరో వాహనాన్ని సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగ చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై జగదీష్‌తోపాటు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సంజీవ, దంతాలపల్లి, నెల్లికుదురు, నర్సింహులపేట ఎస్సైలు రాజు, సతీష్, క్రాంతి కిరణ్‌తోపాటు పోలీసులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన పోలీసులు

*గార్ల, జూలై20 ప్రభాతవార్త:*

గతమార్చినెలలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ సంబందిత బాధితుడికి అందజేయడం జరిగిందని ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ దినపత్రిక ఆంధ్రప్రభ మండల రిపోర్టర్ తాళ్ళూరి కొండల్‌రావు గత మార్చి నెలలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు పోలీస్‌స్టేషన్‌లో అందించిన పిర్యాదు మేరకు సిఈఐఆర్ యాప్ ద్వారా ఛేదించి సెల్‌ఫోన్‌ను దొరకబట్టడం జరిగిందని పెర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంబందిత బాధితుడికి సెల్‌ఫోన్ అందించడం జరిగిందని తెలిపారు. అందుకు బాధితుడు ఎస్సై, పోలీస్‌సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## గుడుంబాను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, జూలై 20, ప్రభాతవార్త*



గుడుంబాను విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ నిలోజు వెంకటేశ్వర్లు అన్నారు. దుగ్గొండి, లక్ష్మీపురం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన గుగులోతు రోజు 50 లీటర్ల గుడుంబాను తీసుకొని వస్తున్న క్రమంలో లక్ష్మీపురం రోడ్డు ఫంక్షన్‌హాల్ దగ్గర వరంగల్ పోయేందుకు ఆటోకోసం ఎదురుచూస్తుండగా దుగ్గొండి పోలీసులు పెట్రోల్ చేస్తుండగా 50 లీటర్ల గుడుంబాతో దొరికిపోయాన్నారు. గుడుంబాను స్వాధీనపం చ్చుకొని నింధితున్ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కిరాణం షాపులో దొంగతనం

*చెన్నారావుపేట, జూలై 20, ప్రభాతవార్త*



కిరాణం షాపులో దొంగతనం జరిగిన సంఘటన మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో నెలకొంది. గ్రామ కాచిగూడకు చెందిన పఠాన్ నాగులు అనే వ్యక్తి బస్టాండ్ ఎదురుగా కిరాణం షాపు నడుపుతున్నాడన్నారు. రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి షాపు మూత వేసి ఇంటికి వెళ్లాడన్నారు. తెల్లవారి ఉదయం వచ్చే సరికి షాప్ వెనకాల తెరిచి ఉందన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి షాపును పగలగొట్టి లోనికి వెళ్లారన్నారు. షాప్‌లో ఉన్న నగదు, సామాగ్రి ఎత్తుకెళ్లారన్నారు. సుమారు పదివేలకు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నారు. కాగా ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. దీనిపై విచారణ చేపట్టి దొంగలను శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్

*పరకాల, జూలై 20, ప్రభాతవార్త*



అంటు వ్యాదులు ప్రబలకుడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరకాల మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ కోరారు. శనివారం ఒకటో వార్డు పరిధిలోని బొడ్రాయి, రజక, ముస్లిం, వారాల వాడలలో సానిటేషన్ పనులను పరిశీలిస్తూ ఇంటింటికి తిరిగి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఇంటింటికి తిరిగి తగు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. అంటూ వ్యాదులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వార్డు పరిధిలో పరిశుద్యానికి అధిక ప్రాధాన్యతమిస్తూ కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కాలనీవాసులు కూడా పారిశుద్ధ్య కార్మికులకు సహకరిస్తూ చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్లలో వేసి పారిశుద్ధ్య కార్మికులు తీసుకువచ్చిన ఆటోలోనే వేయకుండా డస్ట్‌బిన్లఓ వేసి పారిశుద్ధ్య కార్మికులు తీసుకువచ్చిన ఆటోలోనే వేయాలన్నారు. వర్షాకాలం కావడంతో అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అటూ వ్యాధులు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ డ్రమ్ములు, సిమెంట్ గోళాలు, నల్ల గుంతలు, పూల కుండీలు, టైర్లు, సంపులు, బిల్డింగ్‌పైన ఉన్న ప్లాస్టిక్ సింటెక్స్‌లు, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బోండాలు, వారానికి ఒకసారి తనిఖీ చేసి ఎక్కువ రోజులు నిలువ ఉన్న నీటిని తీసివేయాలన్నారు. ఇంటి పరిసరాలు పరివ్రుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమకాటు ద్వారా డెంగ్యూ, ఫీవర్, మలేరియా, చికెన్‌గునియా, మెదడువాపు, బోధకాలు, తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మొదటి పేజి తరువాయి

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గత మూడు రోజులుగా ఏడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మరియు మంథని నియోజకవర్గ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు వరద నీటి ప్రవాహాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్‌లు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులను ఆదేశించారు. నిరంతరం వర్షాలు కురుస్తున్న సందర్బంగా పట్టణ ప్రజలు, మారుమూల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రతలు తీసుకోవాలని, వాగులు, చెరువుల నీరు చేరే అవకాశం ఉన్న లోతట్టు గ్రామాల ప్రాంత ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రదేశాలకు అధికారులు వెంటనే తరలించాలని, ప్రజలకు ఎలాంటి ముప్పు రాకుండా వారికి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలతో మంచి సౌకర్యాలు కల్పించాలని కోరారు. చెరువులు, కాలువలు, కుంటలు వద్ద ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలని తెలియజేశారు. మరి ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు ఉన్నచోట విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు తగిన సూచనలు అందించాలని కోరారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో, కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను, మేరలను మేపడానికి మరియు చేపలు వేటకుగాని ఎవరు వెళ్లవద్దు అని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసు కోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించగలరని తెలి పారు. వాహనదారులు ప్రయా ణించే టప్పుడు జాగ్రత్తగా ప్రయా ణించాలని, వర్షానికి రోడ్లు కొట్టుకు పోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.



కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని, ఈ వర్షాలకు కల్వర్టు, చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహి స్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయవద్దని కోరారు. గోదావరి నది, వాగుల పరివాహ గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు పూర్తి దృష్టి సారించాలని కోరారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొన్ని లోతట్టు ప్రాంతాలలో గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అలాంటి చెరువులు కాలువలను గుర్తించి వెంటనే ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌లను ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశించారు.

# బ్యాంక్ సాంకేతిక సమస్యలు

### -జమకాని రైతు రుణాలను పరిష్కరిస్తాం
### -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా

*జనగామ కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త :*

రైతు రుణాల చెల్లింపులో చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామ ఇండియన్‌బ్యాంక్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో రైతులకు అందిస్తున్న రుణమాఫీ తీరును అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లు కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత బ్యాంకు, మండల వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిల్పూరు మండలం మల్కా పూర్ ఇండియన్ బ్యాంక్‌లో ఏర్పాడిన సాంకేతిక కారణం వలన మొదటి విడత లక్షలోపు రుణాలు కొందరికే వచ్చాయని రైతులు ఆందోళన చెందరాదని, సాంకేతిక సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులందరికి రుణాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. రుణమాఫీ ప్రక్రియను ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో



పర్యటించి సమస్యలు పరిష్కరిస్తు లబ్ధిదారులకు అండగా నిలవాలన్నారు. సమస్యల తక్షణ పరిష్కారానికి జిల్లాస్థాయిలో తెలిసేలా వ్యవసాయ శాఖ బ్యాంక్, మండలస్థాయి అధికారులు 12మండలాలకు మండలాల వారిగా వాట్స ప్‌గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సాధ్యమైనంత వరకు మండలస్థాయిలోనే సమస్యలు పరిష్కరిస్తూ రుణమాఫీ సజావుగా జరిగేలా కృషిచేయాలన్నారు. ప్రధానంగా ఎక్కువమంది రుణమాఫీ రైతులు ఉన్న గ్రామాలను ప్రాతిపదికగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ కలెక్టర్‌సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, వ్యవ సాయ శాక అధికారి వినోద్‌కుమార్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో మేము సైతం

### మొదటి పేజి తరువాయి

వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. వరద ముంపు లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు అందించ డానికి పోలీస్‌శాఖ అధికారులు సిద్దంగా ఉన్నారన్నారు. స్దానిక పోలీసులు



తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా ఉధృతంగా ప్రవహించిన అక్కడికి గ్రామ ప్రజలు ఎవరు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, తాళ్లు వంటి పరికరాలు ఏర్పాటు చేశామని ప్రజలు సహకరించాలని ప్రమాదాల భారీన పడకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతవారణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ ప్రజలకు సూచించారు.

**తాడ్వాయి మండలంలో...**

కొత్తూరు రెడ్డిగూడెం లోలెవల్ వంతెన వద్ద వరద తీవ్రతను అంచనా వేస్తూవాగులో పెరుకుపోయినా చెత్తను, విరిగిన చెట్లను పోలీస్ అధికారులు తొలగించారు. మేడారం కాటాపూర్ రహదారిలో వాహనదారులకు అంతరాయం కలగకుండా వర్షానికి రోడ్‌పై కూలిన చెట్లను తొలగింపుకి తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి చర్యలు చేపట్టారు.


**ఏటూరు నాగారం మండలంలో....**

వరంగల్ ఏటూరునాగారం ప్రధాన రహదారి అయిన మంగపేట మండల పరిధిలో ఉన్న కొత్త మల్లూరులో తెల్లవారుజామున ప్రధాన రహదారిపై చెట్టు అడ్డంపడి వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంది. సమాచారం తెలిసిన ఎస్సై సురేష్ తెల్లవారుజామున 4.30నిమిషాల ప్రాంతంలో రోడ్డుపై ఉన్న చెట్లు తొలగించారు.

**జోరు వానలో సైతం... పోలీస్ సేవలు**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులపై కొన్ని చోట్ల భారీ వృక్షాలు నెలకొరిగి వాహనదారుల ప్రయాణానికి ఆటంకం ఏర్పడింది. ఆయా పరి ధిలో గల పోలీస్ అధికారులు జోరువానను సైతం లెక్కచేయకుండా తక్ష ణమే స్పందించి రహదారికి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి ప్రయా ణికు లకు మార్గం సుగమం చేశారు. జోరువానలో సైతం ప్రజలను అప్రమ మత్తం చేస్తూ సేవలందిస్తున్న పోలీస్‌శాఖను ప్రజలు ప్రశంసలతో ముంచేత్తారు.





## డా.అప్పయ్యకు హర్యానా గవర్నర్ అభినందనలు

*ములుగు, జూలై 20, ప్రభాతవార్త :*



తెలంగాణ ఆరోగ్యశాఖ అధికారుల పని తీరుకు ముగ్దులయిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఫోన్‌లో డా. అప్పయ్యను అభి నందించారు. ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య కాలినడకన 16 కిలో మీటర్లు ప్రయణించి వాజేడు మండలం లోని మారు మూల గ్రామానికి వెళ్లి 11 గిరిజన కుటుంబాలకు మందులు, దోమ తెరలు, ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ విషయాన్ని దిన పత్రికల ద్వారా తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎంతో సంతోషించి డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్యతో ఫోన్‌లో మాట్లాడి, ఆయన విధి నిర్వహణను మెచ్చుకొని హృదయపూర్వకంగా అభినందించారు.

# నిర్మాణ పనులలో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.

*ములుగు జిల్లా, జులై 20, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల సమీకృత కలెక్టర్ భవనాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నూతన మెడికల్ కళాశాల సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్‌తో షిఫ్ట్‌ల వారిగా పనులు చెయించాలని నాణ్యత ప్రమాణాలులోపించకుండ వేగంగాపూర్తిచేయలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు నిర్ణీత కాలంలో డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించరు.















## అభివృద్ధిపై కలెక్టర్‌తో సమీక్ష

మహబూబాబాద్,జూలై20,(ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌ను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌లు శనివారం మర్యాద పూర్వకంగా కలసి జిల్లా అభివృద్ధి పురోగతిపై సమీక్షించారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ పాత్ర క్రియాశీలకంగా ఉండాలని కోరారు. అదేవిధంగా కలెక్టర్ దృష్టికి వచ్చే ప్రతి బిల్లును త్వరితగతిన మంజూరు చేసి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

## కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్‌రూం ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,జూలై20,(ప్రభాతవార్త



భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రానున్న రెండుమూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని నీటి ప్రవాహాలు దగ్గరగా ఉన్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంట్రోల్‌రూం నెంబర్: 7995074803ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు అవకాశం ఉంటుందని చెట్ల కింద, సమీపంలో టవర్స్ దగ్గర ఉండరాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్ వస్తువులు, మొబైల్‌ఫోన్ ఉపయోగించరాదని, విద్యుత్ తీగెలకు, స్థంభాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చెయరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మానుకోటలో ఎస్సైల బదిలీలు

మహబూబాబాద్,జూలై20,(ప్రభాతవార్త

మహబూబాబాద్‌లో ఎస్సైల బదిలీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీల్లో మహబూబాబాద్ రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దీపికరెడ్డిని ఎస్పికి అటాచ్ చేశారు. కాగా మహబూబాబాద్ రూరల్‌కు ఎస్.కె రియాజ్ బదిలీపై వచ్చారు. సి.హెచ్ నాగేష్ గూడూరు నుండి మహబూబాబాద్ టౌన్‌కు బదిలీపై వచ్చారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

బయ్యారం,జూలై20,(ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ పరిధిలో బయ్యారం మండలంలోని చుంచుబందం తండా, కోయగూడెం గ్రామాల్లో శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా రవాణా చేస్తున్న చుంచుబంధం తండాకు చెందిన ధరావత్ రామ్కి, ధరావత్ బాబురావులపై కేసు నమోదు చేసి 18లీటర్ల సారాయిని స్వాదీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి తెలిపారు. సారాయి రవాణకు ఉపయోగిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళి వరాహి శక్తిపీఠం ఆధ్వర్యంలో అన్నదానం

కురవి,జూలై20,(ప్రభాతవార్త

బెంగుళూరుకు చెందిన శ్రీకాళి వారాహి శక్తిపీఠం శిష్యబృందం శనివారం కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో మహాఅన్నదానం నిర్వహించారు. శక్తిపీఠం గురువు ఆశీస్సులతో దేశంలోని మహిమాన్వితమైన పురాతన ఆలయాలు, శక్తిపీఠాలలో మహాఅన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## కురవి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అనిల్ నామినేషన్

కురవి,జూలై20,(ప్రభాతవార్త



కురవి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్‌పార్టీ మండల యూత్ నాయకులు కొర్ని అనిల్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. నూతన అధ్యక్ష పదవులకు టిపిసిసి చర్యలు చేపట్టిన నేపథ్యంలో కొర్ని అనిల్ ఆన్‌లైన్‌లో ద్వారా నామినేషన్ దాఖలుచేశారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు.

## న్యాయం చేయాలంటూ ఉపాధ్యాయుని భార్య ఆవేదన

**-విచారణ చేపట్టిన ఎంఈవో పూల్‌చంద్**

కురవి,జూలై20,(ప్రభాతవార్త



తనకు న్యాయం చేయాలని మండలంలోని నల్లెల గ్రామ శివారు గాజతండా జిపి టేకుల తండాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుగులోతు వీరభద్రం భార్య సుగుణ ప్రభుత్వాన్ని కోరారు. వివరాల్లోకి వెళితే గత 1992 సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు వీరభద్రంతో వివాహం జరుగగా భార్యభర్తల ఘర్షణల నేపథ్యంలో 27సంవత్సరాలుగా దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో వీరభద్రం చట్టపరంగా విడాకులు ఇవ్వకుండా మరో వివాహం చేసుకున్నారు.

## చెక్‌డ్యాం మీదుగా పొంగిప్రవహిస్తున్న పాఖాలయేటి వరదనీరు

**- గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

గార్ల, జూలై20 (ప్రభాతవార్త:



గతరెండు రోజులుగా ఒకమోస్తరుగా కురుస్తున్న వర్షానికి శనివారం రాంపురం సమీపంలో చెక్‌డ్యాం మీదుగా పాఖాలయేటి వరదనీటితో పొంగి ప్రవహిస్తుంది. సిఐ రవికుమార్ ఎస్సై జీనత్‌కుమార్‌తో కలిసి చెక్‌డ్యాంను సందర్శించి వరదనీరు పొంగిచెక్డ్యాం మీదుగా ప్రవహిస్తుండటంతో చెక్డ్యాం మీదుగా రాకపోకలు సాగించకుండా భారీగేట్లను ఏర్పాటు చేయించి ప్రమాదం జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. చెక్డ్యాం మీదుగా రాకపోకలు సాగించరాదని, వాహనాలు శుభ్రంచేయడం, ఈతకొట్టడం లాంటివి చేయరాదని పైనకురుస్తున్న వర్షానికి వరదనీరు మరింత పెరుగుతు ఉంటుందని జాగ్రత్తలు వహించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించితే వరదప్రవాహంతో ప్రమాదంపొంచి ఉందని పోలీస్‌వారితో సహకరించాలని ఆయన సూచించారు. వరదనీరు పొంగి ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీల చెందిన పలుతండా గ్రామాలకు గార్లతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందులు మొదలైనాయి.ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

## భారీ వర్షాలకు ఓసి-3లో నిలిచిపోయిన ఓబి, బొగ్గు ఉత్పత్తి

**-సింగరేణికి భారీ నష్టం**

గణపురం, జూలై 20, (ప్రభాతవార్త

మండలంలోని బస్వరాజుపల్లిలోని సింగరేణి ఓపెన్ కాస్ట్-3 ప్రాజెక్టులో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు ఓపెన్ కాస్ట్‌లోని వరద నీరు చేరడంతో ఓబి, బొగ్గు ఉత్పత్తి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఓసి-3 ప్రాజెక్టులో ప్రతిరోజు 2500 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తికాగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉత్పత్తి నిలిచిపోవడంతో సింగరేణికి కోట్ల రూపాయల్లో నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

## సీతారామ ప్రాజెక్టు జలాలు ఏజన్సీ మండలాలకు అందించాలి

గార్ల, జూలై20 (ప్రభాతవార్త:



సీతారామ ప్రాజెక్టు జలాలు ఏజన్సీమండలాలకు అందించి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని మండల అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపిపార్టీ జిల్లా సర్వసభ్యసమావేశానికి ముఖ్య అతిధిగా హజరైన ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడెం నగేష్‌కు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈసందర్బంగా అఖిలపక్షం నాయకులు జడసత్యనారాయణ, కందునూరి ఈశ్వరలింగం మాట్లాడుతు అశ్వాపురం మండల కుమ్మరిగూడెం వద్ద గోదావరి జలాలు టేకులపల్లి మండల రోళ్ళపాడు వద్ద రిజర్వాయర్ నిర్మించి కొత్తగూడెం, పినపాక, ఇల్లందు, డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలలోని భూములకు నీరందిస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం 2016లో శంకుస్థాపన చేశారని, డిజైన్‌మార్చడంతో ఈఐదు నియోజకవర్గాలకు నీరందదన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలోనైనా ఏజన్సీ ప్రాంతాలకు సాగునీరందించాలని, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా తక్షణమే పనులు పూర్తి చేయాలని, సీతారామప్రాజెక్టు కొత్తడిజైన్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జంపాల వెంకన్న, ఇర్రిరవి, శాంతికుమార్, తదితరులున్నారు.

## పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

**-కమ్యూనిటీ కోఆర్డినేటర్ బోయిన్పల్లి రాధ**

ప్రభాతవార్త-బాలసముద్రం:



పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమని కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బోయిన్పల్లి రాధ అన్నారు. శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశానుసారం హనుమకొండ జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. భాగస్వాములుగా తల్లిదండ్రులు అనే అంశంపై ఈ సమావేశం నిర్వహించబడింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లస్కర్ బజారు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లష్కరు బజారులో కమ్యూనిటీ కోఆర్డినేటర్ బోయిన్పల్లి రాధ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారిలో క్వాలిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్ కేజీబీవీ వేలూరులో జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని సమస్యలు ఏవైనా ఉంటే సమిష్టిగా చర్చించి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనేక పాఠశాలలో తల్లిదండ్రులు పారిశుద్ధ్య కార్మికులు నియమించాలని సూచన చేశారు.

## బెల్టుషాపుల దోపిడిని అరికట్టాలి

పర్వతగిరి, జూలై 20, (ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని పలు వైన్ షాపుల యజమానులు గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యాన్ని ఏదేచ్ఛగా ఆటోలలో సప్లే చేస్తున్నారు. మద్యం షాపు యజమానులు బెల్ట్ షాపుల వారికి ఎమార్పీ కంటే ఎక్కువ రేట్ చేసి అమ్మడంతో, బెల్ట్ షాపుల వాళ్లు మరింత అధిక ధరలకు మద్యాన్ని విక్రయించడంతో మందుబాబుల జేబులకు తూట్లు పడుతున్నాయి. ఇదంతా ఎక్సైజ్ ఆఫసర్లకు తెలిసే జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్న వైన్స్ షాపుల యజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలి

పర్వతగిరి, జులై 20, ప్రభాతవార్త

వర్షాకాలం దృష్టా రైతులు, విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు. తడిచిన కరెంటు స్థంబాలను ముట్టుకోవద్దని, తడిసిన చేతులతో స్టాటర్లను కానీ, మోటర్లను కానీ ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలన్నారు. పార్కులలో గానీ స్టేడియంలో గాని విద్యుత్ స్థంబాలు ముట్టుకోవదన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోవదన్నారు. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చెత్తలతో ముట్టుకోవదన్నారు. బయట పెట్టిన లైట్లు, నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు, తడిచేతులతో ముట్టుకోవదన్నారు. చిన్నపిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలన్నాఉ. క్వార్టర్‌లలో ఉతికిన బట్టలు ఇనుప తీగపై వేయకూడదన్నారు. గాలి, దూమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోకూడదన్నారు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెనన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయాలన్నారు. వర్షం పడుచున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లను ఆఫ్ చేయాలన్నారు. లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటు లైన్ల క్రింద సెల్‌ఫోన్ మాట్లాడకూడదన్నారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేట్ అయినచో సంబంధించిన అధికారి జేఎల్‌ఎం, ఏఎల్‌ఎం, ఎల్‌ఎం లేదా ఏఈకీ దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

## డిఎఫ్ నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా కాసుల శ్రీనివాస్

### -ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఆదిల్

ప్రభాతవార్త-బాలసముద్రం:



తెలంగాణ డీజేఫ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ముగ్గురు పోటీ చేయడం జరిగింది. బి.శ్రీనివాస్, కాసుల శ్రీనివాస్, కే.నరేష్ పోటీలో ఉన్నారు. ఇందులో కే.నరేష్ విత్‌డ్రా చేసుకోగా ఇద్దరు పోటీలో ఉన్నారు. ఓటింగ్‌లో సభ్యులు అందరు కలిసి పాల్గొన్నారు. బి.శ్రీనివాస్‌పై కాసుల శ్రీనివాస్ అధిక మెజార్టీతో అధ్యక్షులుగా గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఆదిల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సాగంటి మంజుల, ఎర్రోళ సతీష్, కోశాధికారిగా బి.శ్రీనివాస్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన ప్రతి డిజెఫ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు కే. నరేష్, సోరుపాక రాజు, పోశాల బిక్షపతి, అధిక సంఖ్యలో డీజేఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసి వరంగల్ -2 డిపో మేనేజర్‌గా చార్జ్ తీసుకున్న వి.జ్యోత్స్న

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఇటీవల డిపో మేనేజర్ల బదిలీల్లో భాగంగా జనగామ డిపో నుండి వరంగల్-2 డిపోకి బదిలీపై వచ్చిన వి.జ్యోత్స్నా శనివారం మధ్యాహ్నం వరంగల్-2 డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వరంగల్-2 డిపోలో డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న జీ.సురేష్ కరీంనగర్ బస్టాండు ఏటీఎంగా బదిలీ అయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిపోలోని డీయం ఆఫీసు సిబ్బంది సూపర్వైజర్లు కార్మిక సంఘ నాయకులు,సెక్యూరిటీ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది బదిలీపై కరీంనగర్ బస్టాండు ఏటీఎంగా వెళుతున్న జి.సురేష్‌ను శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి.జ్యోత్స్నకు పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిఎం ఆఫీస్ సూపరిండెంట్ సురేష్, ఆఫీసు సిబ్బంది కార్మిక నాయకులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:



వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా అధికారులను ఆదేశించారు. వర్షాల కారణం వాగులు, చెరువుల్లో పెద్ద స్థాయిలో వరద నీరు వస్తుందడండంతో ముందస్తు జాగ్రత్తగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు అప్రమత్తం చేశారు. ప్రధానంగా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వరద నీరు ప్రవహించే వాగులు, చెరువులపై పోలీసులు దృష్టి పెట్టాలని అధికారులు వాగుల్లో నీటి ప్రవాహాలపై పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి వరద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ముఖ్యంగా ట్రై సిటీతో పాటు గ్రామాల్లో గతంలో ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించి ఒకవేళ ఈ వర్షాలకు నివాస ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశాలు ఉంటే అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలతో పాటు సంబంధిత ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉంచాలని పోలీస్ కమీషనర్ అధికారులను ఆదేశించారు.

## అప్రమత్తంగా ఉండండి

### -జిల్లా కలెక్టర్ల సమావేశంలో సిఎస్ శాంతికుమారి

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:



ఉత్తర తెలంగాణలోని 11 జిల్లాల్లో ఈ నెల 20, 21వ తేదిల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఇవ్వాళ్ల, రేపు 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్‌ను ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ పెద్దపల్లి,కరీంనగర్, ములుగు, కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం, కొత్తగూడెం, నిర్మల్ జిల్లాలో ఇవ్వాళ రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా ఈ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఏవిధమైన ప్రాణ ఆస్తి, నష్టంజరగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి ప్రమాధకరంగా ప్రవహించే వాగులపై ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ 11 జిల్లాల్లో కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని తెలియజేశారు.

## ముదిరాజ్‌లను బీసీ ఏ లో చేర్చాలని వినతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



దేవరుప్పుల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుంచి బీసీ ఎ లో చేర్చాలని డీటీ నవీన్‌కుమార్‌కు దేవరుప్పుల మండల ముదిరాజ్ సొసైటీల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్ ఆధ్వర్యంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగరబోయిన మల్లయ్య, మండల ముదిరాజ్ సభ్యులు శనివారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ అనాదిగా ఆర్థికంగా వెనుకబడి అధిక జనాభా గల ముదిరాజ్‌లకు ప్రభుత్వం బీసీ ఏ లో చేర్చి తమ అభివృద్ధికి సహకరించాలని, మండల కేంద్రాల్లో చేపల మార్కెట్‌లు ఏర్పాటుచేయాలని, సబ్సిడీ చేప పిల్లలు కాకుండా నగదు అందిస్తే నాణ్యమైన చేప పిల్లలను సొసైటీలే కొనుగోలు చేస్తాయని, ముదిరాజ్ మహిళా సంఘ సభ్యులకురూ.20లక్షల చొప్పున రుణాలు అందించాలని కోరారు. మండల ముదిరాజ్ సొసైటీల అధ్యక్షులు బొందుగుల సోమయ్య, కాశబోయిన మల్లేశ్, భువనగిరి మారయ్య, తునికి అంజయ్య, దండు యాదగిరి, నాయకులు పెండాల కనకయ్య, సాయిలు, నిమ్మల గణేష్, చెరకు జలేందర్, బొజ్జం యాకయ్య, చిక్కుడు ఎల్లయ్య, పిట్టల యాదయ్య, నర్ర యాదగిరి, పందనబోయిన రాజు పాల్గొన్నారు.

## ఐఏఎస్‌గా ఎంపికైన ప్రణయ్‌ను సత్కరించిన ముఖ్యమంత్రి

రఘునాథపల్లి, జూలై 20 ప్రభాతవార్త :



ఇటీవల విడుదలైన యుపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో విజయం సాధించి ఐఏఎస్‌గా ఎంపికైన తెలంగాణకు చెందిన అభ్యర్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శనివారం హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యుపీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించి ఐఏఎస్‌గా ఎంపికైన రఘునాథపల్లి గ్రామానికిచెందిన కొయ్యడ ప్రణయ్‌కుమార్ ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు. ఈసందర్భంగా ప్రనయ్‌ను స్నేహితులు, బంధువులు అభినందించారు.

## అమ్మ మాట అంగన్‌వాడీ బాట

తరిగొప్పుల, జూలై 20 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని బొంతగట్టు నాగారం సోలిపురం, తరిగొప్పుల అంగన్‌వాడీ సెంటర్లలో అమ్మమాట అంగన్‌వాడీ బాటలోసూపర్‌వైజర్ వసంత, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి చిన్నపిల్లలకు శనివారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు మూడు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించాలని, గర్భిణీ స్త్రీలు పోషక విలువలతో కూడిన ఆహారం అంగన్‌వాడీలో తీసుకోవాలని, పిల్లలకు గుడ్లు, పాలు, బాలామృతం అందించడం జరుగుతుందని, ప్రీ స్కూల్ అవగాహనపై వారు తెలియచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## రెండున్నరేళ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలి

చిల్పూరు, జూలై 20 ప్రభాతవార్త :



రెండున్నరేళ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని చిల్పూరు మండల సూపర్‌వైజర్ దూలమ్మ తెలిపారు. మండలంలోని లింగంపల్లి, శ్రీపతిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దూలమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా దూలమ్మ మాట్లాడుతూ రెండున్నరేళ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని, గర్భిణీస్త్రీలు తప్పకుండా వచ్చి గుడ్లు, పాలు, పిల్లలకు వచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రతీ తల్లిదండ్రులు చిన్నారులను అంగన్‌వాడీకేంద్రానికి, ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.శోభ, సౌభాగ్య, విజయ, రజిత, ఏఎన్‌ఎం మంజుల, శ్రీపతిపల్లి అంగన్‌వాడీ టీచర్ తండా కవిత, గ్రేసి, ఆశ వర్కర్లు, సుమ బాలమణి, మహేశ్వరి తల్లిదండ్రులు పాల్గొన్నారు.